VISALAANDHRA, VIJAYAWADA. Phone 370

* * * Regd No. H. 203

విశాలాంధ్ర

సంపుటి 15 సంచిక 74 | విజయవాడ • 16-6-1965 బుధవారం | 4 పేజీలు 8 పై.

విశాలాంధ్ర
చందా వివరాలు

	ఏజెంటు ద్వారా	పోస్టు ద్వారా
సంవత్సరం	రు. 31.00	రు. 34.00
ఆరు మాసాలు	15:50	17:00
మూడు మాసాలు	7.75	8:50
ఒక మాసం	2:65	2:90



మీ స్టాకిస్టులుగా వుండుటకు మీ కిష్టమేనా ?

కేరళలో 40 వేల మంది కార్మికుల జీవనభృతికి విఘాతం

విద్యుచ్ఛక్తి కోత కారణంగా సిమెంటు, జౌళి, తదితర పరిశ్రమలనేకం మూసివేత

ప్రతిరోజూ ఆరు లక్షల రూపాయలు విలువగల సరకుల ఉత్పత్తి నష్టం

తిరువనంతపురం, జూన్ 14

విద్యుచ్ఛక్తి నిలిపివేత కారణంగా నేటినుండి కేరళ రాష్ట్రంలోని పలు పారిశ్రామిక సంస్థలు మూతబడుతున్నాయి. దాదాపు 40 వేల మంది కార్మికులు నిరుద్యోగులయ్యే ప్రమాదం ఏర్పడింది. ఈ నూతన పరిస్థితి కారణంగా ప్రతిదినం వివిధ పరిశ్రమల్లో 6 లక్షల రూపాయల విలువ చేసే ఉత్పత్తి పడిపోగలదని అంచనా వేయబడింది

కేరళ రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి కొరత మూలంగా చిన్న పరిశ్రమలకు విద్యుచ్ఛక్తి నిలిపివేయడంవల్లనూ, పెద్ద పరిశ్రమ సంస్థలకు కొద్ది మొత్తాల్లో విద్యుచ్ఛక్తిని సరఫరా చేయాలని నిర్ణయించడంవల్లనూ, రాష్ట్రంలో మొత్తం 3 వేల పారిశ్రామిక సంస్థలు దెబ్బ తింటాయి. చాల పరిశ్రమలను మూసివేసుకోవలసిన పరిస్థితి ఏర్పడింది.

పరిశ్రమల మూత కారణంగా దాదాపు 40 వేల కార్మికులు నిరుద్యోగులౌతారు. ప్రతిరోజూ 6 లక్షల రూపాయల విలువ చేసే ఉత్పత్తి పడిపోతుంది.

పెట్రోలు సంపులు, ఆస్పత్రులు, ట్రాన్స్‌పోర్టు వర్క్‌షాపు, వార్తాపత్రికా సంస్థలు, మొదలైన అత్యవసరసంస్థలకు మాత్రమే విద్యుచ్ఛక్తి సరఫరా చేయబడుతుంది.

మద్రాసు రాష్ట్రంలోని పైకారా విద్యుత్ కేంద్రం నుండి ప్రతిరోజూ 2.5 లక్షల యూనిట్లు విద్యుచ్ఛక్తి సరఫరా ఆపుతున్న కారణంగా కాలికట్, కన్నూర్, మలబార్ ప్రాంతాలలో పరిశ్రమలకు ఇబ్బంది కల్గదు.

ఇటీవల రోజుల్లో విద్యుదుత్పత్తి 28 లక్షల యూనిట్లనుండి 16 లక్షల యూనిట్లకు పడిపోయిందని ఎలక్ట్రిసిటీబోర్డు ప్రతినిధి ఒకరు నేడిక్కడ తెలిపారు.

తక్కువ మొత్తాల్లో విద్యుచ్ఛక్తిని వినియోగించే పరిశ్రమలకు నేటినుండి పూర్తిగా విద్యుత్ సరఫరా ఆపివేయబడింది.

కేచ్ మెంట్ ప్రాంతంలో త్వరగా వర్షాలు పడని పక్షంలో విద్యుదుత్పత్తి 12 లక్షల యూనిట్లకు పడిపోవచ్చునని ఆ ప్రతినిధి అన్నారు.

నైవేలీ విద్యుత్ కేంద్రం నుండి ప్రతిరోజూ 5 లక్షల యూనిట్ల విద్యుత్తుని సరఫరా చేయటానికి మద్రాసు ప్రభుత్వం అంగీకరించినప్పటికి సాంకేతిక కారణాలవల్ల ఈ రాష్ట్రం 3 లక్షల యూనిట్లను మాత్రమే ఉపయోగించుకో గల్గుతోందని ఆయన అన్నారు.

విద్యుచ్ఛక్తి నిలిపివేత కారణంగా తిరువనంతపురం పరిసర ప్రాంతాల్లోని రబ్బరు పరిశ్రమల ఫ్యాక్టరీలలోనూ, స్పిన్నింగ్ మిల్లులలోనూ, టీటానియమ్ వస్తువుల ఉత్పత్తి ఫ్యాక్టరీలలోనూ పనిచేసే దాదాపు 15 వేల మంది కార్మికులు నిరుద్యోగులౌతారు.

తిరువనంతపురంలోని స్పిన్నింగ్ మిల్లులు, రబ్బర్ పరిశ్రమల ఫ్యాక్టరీల మూతకారణంగా రోజుకు 30 వేల రూపాయల విలువచేసే ఉత్పత్తి పడిపోగలదని అంచనా వేయబడింది

కొచ్చిన్ – ఎర్నాకులం ప్రాంతాల్లో దాదాపు 350 డ్రాలర్ మిల్లులు, కొచ్చిరిసూన్ మిల్లులు, రంపపు మిల్లులు, ఇంజనీరింగ్ వర్క్‌షాపులు నేటినుండి విద్యుత్ సరఫరా లేని కారణంగా మూత పడ్డాయి.

తిరువాన్కూర్‌లో సిమెంటు ఫ్యాక్టరీ విద్యుత్ కోతమూలంగా నేడు మూసివేయబడింది, ఈ ఫ్యాక్టరీ మూసివేయటం వలన 540 మంది కార్మికులు నిరుద్యోగులయ్యారు. ఈ ఫ్యాక్టరీ నిత్యం 120 టన్నుల తెల్ల సిమెంటును ఉత్పత్తి చేస్తున్నది.

తిరువాన్కూర్ పరిసర ప్రాంతాలలోని 12 మధ్యరకం పరిశ్రమలు మూసివేయబడ్డాయి. ఈ పరిశ్రమల్లో దాదాపు 3 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు.

ఈ పరిశ్రమల్లో ఈ నూతన పరిస్థితి కారణంగా ప్రతిరోజూ 4 లక్షల రూపాయలవిలువ గల ఉత్పత్తి పడిపోతుందని అంచనా వేయబడింది.

త్రిచూర్ జిల్లాలో 25 వేల మందికి నిరుద్యోగం

విద్యుచ్ఛక్తి కోతమూలంగా త్రిచూర్ జిల్లాలోని 3 జౌళిమిల్లులూ, ఒక నూనెమిల్లు దాదాపు 130 పెంపుస్థాయిలు, 25 హ్యాండ్లూమ్ 40 రంపపుమిల్లులు మూతబడ్డాయి ఈ పరిశ్రమలలో దాదాపు 25 వేలమంది కార్మికులు పని చేస్తున్నారు.

మరికొన్ని నూనె మిల్లులు, ఇంజనీరింగ్ వర్క్‌షాపులు కూడా మూతబడ్డాయి.

చాలమంది కార్మికులు మామూలుగా తమ పనులలో ప్రవేశించటానికి పోయారు. మిల్లులు, ఫ్యాక్టరీలుమూసివేయటంతో నిరాశతో ఇళ్ళకు తిరిగి వచ్చారు.

అచు తప్పు తెచ్చిన ముప్పు

హెచ్.ఎమ్.టి. సమ్మెకు దారితీసిన ఉదంతం

బెంగుళూరు, జూన్ 15

ఇటీవల హిందూస్థాన్ మెషీన్‌టూల్స్ ఫ్యాక్టరీలో జరిగిన సమ్మెకు కారణం ప్రైవేట్టు అచ్చు తప్పు అని ఇప్పుడు వెల్లడైంది.

IV వ గ్రేడ్‌కు కొన్ని నెలలక్రితం ప్రమోట్ చేయబడిన ఒక కార్మికుడు V వ గ్రేడ్‌లోనే వున్నట్టు అచ్చు తప్పు పడడంవల్ల కార్మికులు మూడు రోజుల పాటు సమ్మెచేయడం, మానేజిమెంట్ లాకౌట్‌ను ప్రకటించడం వంటి పెద్ద గొడవ జరిగింది.

ఇప్పుడు ఈ వివాదం సంతృప్తికరంగా పరిష్కారమైంది. సమ్మె విరమింపబడింది. హిందూస్థాన్ మెషీన్ టూల్స్ ఫ్యాక్టరీ తిరిగి యథాప్రకారం పనిచేస్తున్నది.

లండన్‌లో ప్రధాని శాస్త్రి

లండన్, జూన్ 15

భారత ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి తన కెనడా పర్యటనను ముగించుకొని విమానంలో శీఘ్రవేళ ఉదయం లండన్ చేరుకున్నారు.

లండన్‌లో జరుగబోయే కామన్వెల్త్ ప్రధానుల సమావేశంలో ప్రధానిశాస్త్రి పాల్గొంటారు

తొలి వార్తలు

మాంట్రియల్, జూన్ 14

ప్రధాని శాస్త్రి కెనడాలో అయిదురోజుల పర్యటనను పూర్తిచేసుకొని నే డిక్కడనుంచి విమానంలో లండన్‌కు బయలుదేరారు.

కెనడా విదేశాంగ మంత్రి పాల్‌మార్టిన్ ప్రధాని శాస్త్రికి వీడ్కోలిచ్చారు.

మాంట్రియల్ యూనివర్శిటీ నేడు ప్రధాని శాస్త్రికి గౌరవ పట్టాను ప్రదానం చేసింది.

గౌరవపట్టాను ప్రదానంచేసి సందర్భంగా శ్రీ శాస్త్రి యూనివర్శిటీ సత్యేతర స్నాతకోత్సవంలో కృతజ్ఞత తెలుపుతూ "ఈ మహాగౌరవానికి తగిన అర్హత నాకు లేదేమోనపిస్తున్నది" అని అన్నారు.

విజయనగరంలో కిలోబియ్యం రు.1-25

చౌకధాన్యం డిపోలు హెచ్చుగా కావాలని ప్రజల కోరిక

విజయనగరం, జూన్ 14

విజయనగరంలో బియ్యం ధరలు విపరీతంగా పెరుగుతున్నవి. ప్రస్తుతం కిలో 1-25 పైసలు అమ్ముతున్నారు. ఇంకా ధరలు పెరిగే ప్రమాదం వున్నది. అదువలన చౌకడిపోలు అధిక సంఖ్యలో తెరిచింది ధరలు అదుపులో పెడవలసిన అవసరం ఎంతైనా వున్నదని ప్రజలు కోరుతున్నారు. (వి. వి.)

పాక్ సైనిక స్థావరాల్లో కొండజాతి ప్రజలు

జమ్మూ, జూన్ 14

ఛాంబ్ రంగంలో సరిహద్దు ప్రాంతాల్లో పాకిస్తాన్ స్థావరాల్లో పాక్ సైనికుల స్థానంలో కొండజాతులవారు కన్పడుతున్నట్లు భారతీయ సరిహద్దు సైనికులు తెల్పుతున్నారు. యుద్ధ విరమణరేఖ పరిసర ప్రాంతాల్లో పాక్ గెరిల్లా చర్యలు విజృంభిస్తున్నాయి.

ఐరాస బాకీల చెల్లింపు వివాదం

ప్రతిష్టంభన తొలగనిస్థితి

న్యూయార్క్, జూన్ 14

అమెరికా తన విధానాన్ని మార్చుకోవడం పోతే ఐ. రా. స. ఆర్థిక చిక్కులను అధిగమించటంపై స్వతంత్రంగా తా మిష్టపడ్డ విరాళాన్ని ఉపసంహరించుకోవలసి వస్తుందని ఐ. రా. స. లో సోవియట్ ప్రతినిధివర్గ నాయకుడు నికొలాయ్ ఫెడరెంకో గత రాత్రి హెచ్చరించారు.

ఐ. రా. స. లో అమెరికా ప్రతినిధి ఫ్రాన్సిస్ ప్లిమ్‌టన్స్ నే డొక ప్రకటన చేస్తూ, ఐ.రా.స నిబంధనావళి ననుసరించి, రెండు సంవత్సరాలు ఐ.రా.సకు చెల్లించవలసిన బాకీ నిల్వ ఉన్న పక్షంలో ఆ దేశానికి ఓటింగ్ హక్కు ఉండదని, కనుక రష్యాకు ఓటింగ్ హక్కు ఉండ కూడదని అన్నారు.

ఐ. రా. స. శాంతి దళాలకు అయ్యే ఖర్చు భరించే విషయంలో సోవియట్ అభిప్రాయాల మధ్య ఏర్పడిన వివాదం 64-65 సర్వసభ్య సమావేశంలోని తీవ్రసంక్షోభానికి కారణమైంది.

లాల్‌గాడి తాలూకాలోని కోనందేరి అను గ్రామంలో అగ్నిప్రమాదం జరిగి తొంభై ఇళ్ళు తగలబడి పోయాయి.

పోటీపార్టీకి శాసన సభ్యుని రాజీనామా

కమ్యూనిస్టు ఐక్యతకై కృషి చేస్తానని శ్రీ నంద్యాల శ్రీనివాసరెడ్డి ప్రకటన

హైదరాబాద్, జూన్ 14

నల్లగొండజిల్లా నుంచి శాసన సభకు ఎన్నికైన శ్రీ నంద్యాల శ్రీనివాసరెడ్డి పోటీ కమ్యూనిస్టుపార్టీ సభ్యత్వానికి రాజీనామా ఇచ్చారు.

పోటీపా తో తన సంబంధాలను పూర్తిగా త్రెంచుకొంటున్నానని, తాను శాసనసభలో ఇ.పి పెండెంట్ సభ్యుడుగావుంటానని ఆయన విడుదలచేసిన పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీ శ్రీనివాసరెడ్డిగారిని ఆయిదు నెలల అనంతరం డిటెన్షన్ నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు విడుదల చేసింది. గత కొంచె రోజులుగా ఆయన పెరోల్‌పై విడుదలై, అనుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

పోటీపార్టీ విధానాలలోగాని, ఆశయాలలోగాని తనకు విశ్వాసం లేదని ఆయన తన ప్రకటనలో ఉదహరించారు.

కమ్యూనిస్టు ఉద్యమ ఐక్యతకోసం తాను గట్టిగా కృషిచేస్తానని ఆయన వివరించారు.

కమ్యూనిస్టు ఉద్యమంలో చీలికరావటంవల్ల ఎంతో నష్టం జరిగినదని, అభిప్రాయభేదాలు తీవ్రమైనవే అయినప్పటికీ అభిప్రాయభేదాలకు చీలిక తుది పరిష్కారంకాకూడదని ఆయన అన్నారు.

రెండు అమెరికన్ విమానాల కూల్చివేత

ఇంకా అనేకవాటికి నష్టం

హానోయ్, జూన్ 14

ఉత్తర వియత్నామ్‌పై నేడు దాడిచేసిన అమెరికన్ విమానాలలో రెండింటిని నేలకూల్చి అనేకవాటిని నష్టపర్చడం జరిగినదని ఉత్తర వియత్నామ్ వార్తాసంస్థ ప్రకటించింది.

ఇంతవరకు ఉత్తరవియత్నాం భూభాగంపై కూల్చివేయబడిన అమెరికన్ విమానాల సంఖ్య 325 కి పెరిగింది.

అమెరికా విమానాలు వరిపొలాలపైన, ఆసుపత్రులపైన, ఫ్యాక్టరీలపైన, నివాసాలపైన అగ్నివర్షం కురిపిస్తున్నదని ఆ ప్రకటనలో వివరించారు.

డొమినికన్‌లో సంఘర్షణ

శాంతో డొమింగో, జూన్ 14

గత ఆదివారం నాటి రాత్రి డొమినికన్ రిపబ్లిక్ రాజధాని శాంతో డొమింగోలో అమెరికన్ రాయబారసంస్థ ఉమ్మడిసైనిక దళంలోని బ్రెజిలియన్ సైనికులకు, కర్నల్‌ఫ్రాన్సిస్కో కామినో నాయకత్వానగల విప్లవ సైనికులకు మధ్య పదిహేను నిముషాలపాటు సంఘర్షణ జరిగినట్లు అమెరికన్ రాయబార సంస్థ ఇలాన్ కేంద్ర కార్యాలయంవారు నిన్న ప్రకటించారు.

ఈ సంఘర్షణలో తమకు నష్టాలు వాటిల్లలేదని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

భాషా సమస్యపై తీర్మానం అమలు

కామరాజ్ వివరణ

న్యూఢిల్లీ, జూన్ 14

భాషా సమస్యపై కాంగ్రెసు కార్యవర్గం అమోదించిన తీర్మానాన్ని ఎలా అమలు జరపాలి అన్నవిషయం నిర్ణయించవలసింది కేంద్ర ప్రభుత్వమేనని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్ నాడార్ నే డిక్కడ అభిప్రాయం వ్యక్తం చేశారు.

విజయవాడలో ఉష్ణోగ్రత

విజయవాడ, జూన్ 16

నేడు విజయవాడలో 102 ఫారన్‌హీటు డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత ఉన్నది.

చిన్న పత్రికల స్థితిగతులపై దర్యాప్తు

న్యూఢిల్లీ, జూన్ 14

చిన్న పత్రికల స్థితిగతులపై దర్యాప్తు జరుపుటకున్న సంఘం జూన్ 17 నుండి 25 వరకు ఢిల్లీలో పత్రికా యజమానుల ప్రతినిధులు, పాత్రికేయులు, ప్రభుత్వోద్యోగులనుండి సాక్ష్యం సేకరించగలదని నే డిక్కడ ప్రకటించారు.

వాతావరణం

మద్రాసు, జూన్ 16

ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంతంలో రాయలసీమ 48 గంటలలో భారీ వర్షాలుగాని, లేక ఒక మోతాదు వర్షాలుగాని పడవచ్చు. కేరళ, మైసూరు, కోస్తా ప్రాంతాలలోనూ ఒక మోతాదులో వాన పడగలదు పూర్తి సూచనలున్నాయి.

అభివృద్ధి పథకాలలో 5 శాతం కోత

పాక్ నిర్ణయం ; భారత్ పై నిందలు

రావల్పిండి, జూన్ 14

భారతదేశం సరిహద్దులలో అత్యవసర పరిస్థితిని సృష్టించినదని నిందలు వేస్తూ ఆకారణంగా అభివృద్ధిపథకా లన్నింటిలోను 5 శాతం కోత పెట్టటానికి ప్రభుత్వం నిర్ణయించినదని నేడు నేషనల్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో ప్రసంగిస్తూ పాకిస్తాన్ ఆర్థికమంత్రి మహమ్మద్ షోయిబ్ అన్నారు.

పాకిస్తాన్ రక్షణ, భద్రతలదృష్ట్యా బడ్జెట్‌లోని అభివృద్ధి పథకాలలో ఈ కోత అవసరమైందని ఆయన అన్నారు.

జాన్సన్ ఆహ్వానానికి ప్రధానిశాస్త్రినిరాకరణ

అట్టావా, జూన్ 14

అమెరికా అధ్యక్షుడు జాన్సన్ వచ్చే ఆకురాలు కాలంలో తనను అమెరికా పర్యటించవలసినదిగా ఆహ్వానించాడు. అయితే దానిని అంగీకరించడం తనకు సాధ్యం కాదని భారత ప్రధాని శ్రీ శాస్త్రి నే డిక్కడ తెలిపారు.

ప్రధాని శ్రీ శాస్త్రి నే డిక్కడ పత్రికాసమావేశంలో ప్రసంగిస్తూ ఈ విషయం వెల్లడి చేశారు.

ఆకురాలు కాలంలో భారత పార్లమెంటు సమావేశం వుండే దృష్ట్యా తాను అప్పట్లో అమెరికా పర్యటించడం సాధ్యం కాదని తనకు వివరించాడు.

గతంలో ప్రధానమంత్రిని అమెరికా పర్యటనకు ఆహ్వానించి, ఆ తరువాత పర్యటనను జాన్సన్ రద్దు చేసిన విషయం పాఠకులకు విదితమే.

తెల్సుకోవలసింది శ్రీ శాస్త్రేనట

వైట్‌హౌస్ ప్రతినిధి ప్రకటన

వాషింగ్టన్, జూన్ 15

అమెరికా అధ్యక్షుడు జాన్సన్ పంపిన ఆహ్వానాన్ని అంగీకరించి, వాషింగ్టన్‌కు రావడమా లేక మానడమా అన్న విషయం తెల్సుకోవలసినది ప్రధాని శాస్త్రి మాత్రమేనని వైట్‌హౌస్ ప్రతినిధి డ్యారిడీ నిన్న ఇక్కడ పత్రికా విలేకరులతో ముచ్చటిస్తూ పేర్కొన్నారు.

ఆహ్వానకాలంలో వాషింగ్టన్‌కు రావలసింది గా తనను జాన్సన్ ఆహ్వానించారని, అయితే ఆ ఆహ్వానాన్ని తాను అంగీకరించగల స్థితిలోలేనని ప్రధాని శాస్త్రి అట్టావాలో చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ, వైట్‌హౌస్ ప్రతినిధి పై విధంగా పేర్కొన్నారు.

ప్రదేశ్ మున్సిపల్ లోకల్ బోర్డు వర్కర్స్ మహాసభ

జూలై 10, 11 తేదీలకు వాయిదా

గుంటూరు, జూన్ 14

గుంటూరునుండి ప్రదేశ్ మున్సిపల్, లోకల్‌బోర్డు వర్కర్ల మహాసభ అక్టోబరు నెలలో జరిగే విధంగా ప్రకటిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ అండ్ లోకల్ బోర్డు ఎంప్లాయీస్ మహాసభ జూన్ 12, 13 తేదీలలో జరుగవలసి యుండెను. అయితే మహాసభ యేర్పాట్లలో ప్రతినిధులకు తగు వసతులు కల్పించే నిమిత్తం ఆహ్వానసంఘం వారు యీ మహాసభను జూన్ 19, 20 తేదీలకు వాయిదా వేయవలసి జరిగింది.

ఈ తేదీల మార్పు అనంతరం వివిధ ప్రాంతాలనుండి యూనియన్‌లు యీ తేదీలలో మార్పుకొని, నిరాయుధీకరణ సాధన ద్వారా ప్రపంచశాంతిని సుస్థిరమొనర్చడానికి గట్టి కృషి జరపాలని ఆయన సూచించారు.

దాదాపు పన్నెండు ఈ ప్రతిపాదనను సమర్థించవలసి ఉన్నదని ఆయన ఉద్ఘాటించారు.

అగ్రరాజ్యాలు రహస్యంగా ఒక దానిపుమీద ఒకటి దాడిచేయగల్గుతున్నవనీ, కాని, వాటిని ఎవరూ చూడకుండా పట్టుకు పిడిస్తున్నవనీ శ్రీ శాస్త్రి అన్నారు.

శాస్త్రి శాంతి ప్రతిపాదన

అగ్రరాజ్యాలు "యుద్ధ విరమణ"ను పాటించాలని

మాంట్రియల్, జూన్ 14

పరస్పరం సంఘర్షణకు కొట్టుకున్న అగ్రరాజ్యాలు కొంతకాలం పాటు తమ సంఘర్షణను విరమించాలని ప్రధాని శాస్త్రి నే డిక్కడ మాంట్రియల్ యూనివర్శిటీ ప్రత్యేక స్నాతకోత్సవసభలో ప్రసంగిస్తూ ప్రతిపాదించారు.

ఈ యుద్ధవిరమణ కాలాన్ని అవకాశంగా తీసుకొని, నిరాయుధీకరణ సాధన ద్వారా ప్రపంచశాంతిని సుస్థిరమొనర్చడానికి గట్టి కృషి జరపాలని ఆయన సూచించారు.

అగ్రరాజ్యాలు ఈ ప్రతిపాదనను సమర్థించవలసి ఉన్నదని ఆయన ఉద్ఘాటించారు.

వియత్నాం పోరులో అమెరికా ప్రత్యక్ష జోక్యం ప్రతిపాదన

ప్రమాద భరితమని శ్రీ శాస్త్రి హెచ్చరిక

అట్టావా, జూన్ 14

వియత్నాం పోరాటంలోనికి అమెరికా తన సైనిక బలగాలను దింపడం తీవ్ర పరిణామానికు దారితీయవచ్చునని భారత ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి శనివారం నాడు 'గ్లోబ్ అండ్ మెయిల్' పత్రికకు యిచ్చిన ఒక యింటర్వ్యూలో హెచ్చరించారు.

ఈగోడ్డిని ఆ పత్రిక యీ రోజు ప్రచురించింది.

వియత్నాం యుద్ధంలో చైనా జోక్యం కల్గించడానికు ప్రమాదాన్ని, అది పెద్ద యుద్ధంగాపరిణమించగల ప్రమాదాన్నిదృష్టిలో పెట్టుకొనే శ్రీ శాస్త్రి ఆ విధంగా చెప్పి వుంటాడని ఆ విలేకరి రాశాడు.

ఏది ఏమైనా తమ దేశ భవిష్యత్తును ఉత్తర దక్షిణ వియత్నాం ప్రజలస్వయంగా, సాధారణ ఎన్నికలద్వారా పరిష్కరించుకోవలసి వుంటుంది అని శ్రీ శాస్త్రి చెప్పారు.

"నాకు తెలిసిన మేరకు యిప్పుడైనా మరికొంత వ్యవధి తరువాత అయినా అమెరికా ముఖ్యులు సంప్రదింపులకు సుముఖంగానే వుంటారు. అయితే సంధాషణలు ప్రారంభించడానికి ముందు, అమెరికా మరికొన్ని యితర చర్యలు తీసుకోవలసి వుంటుంది అని ఆయన ఒక ప్రశ్నకు జవాబిచ్చారు.

ఆస్ట్రేలియా దళాలో అయిదువేలకు, కొరియా దళాలు, థాయ్‌లాండ్ దళాలు వియత్నాంలో పోరాడుతున్నాయి.

ఉత్తర వియత్నాంపై అమెరికా బాంబులు వేయడం విరమించివుంటే, ఏదో ఒక రకమైన సంప్రదింపులు ప్రారంభం కావడానికి సుముఖ వాతావరణం నెలకొనివుండేదని ప్రధాని శాస్త్రి ఉద్ఘాటించారు.

వియత్నామ్‌నుంచి అమెరికా దళాలను "విరమణ" ఉపసంహరించక తప్పదు గదా అని శ్రీ శాస్త్రి అన్నారు.

పక్షే కొందిరోజులలోపు, వారాలలో జరుగబోతున్న చర్చల చరితంగావియత్నాంపై ఏదోఒకవిధమైన సంప్రదింపులు ప్రారంభం

(మిగతా 3 వ పేజీలో)

మరో కొరియా యుద్ధం.....

వియత్నాంలో అమెరికా చర్యలపై ప్రావ్దా వ్యాఖ్య

మాస్కో, జూన్ 14

దక్షిణ వియత్నాం బలగాలను అండగా తమ వైపునకు రంగంలోకి దింపడానికి ఉపక్రమించాలని అమెరికా యుద్ధాన్ని మరో కొరియా యుద్ధంగా పరిణమింప జేయాలని అమెరికా చూస్తున్నదనే ప్రమాదం ప్రజలంతా నిర్ధారణకు రాగలదని, సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక 'ప్రావ్దా' మాస్కోలో వ్యాఖ్యానించింది.

దినపత్రిక జాన్సన్ ప్రభుత్వం వియత్నాం యుద్ధాన్ని విస్తృతపరచడానికి మరో అడుగు ముందుకు వేస్తున్నదని స్పష్టం. ఇది చాలా ప్రమాదభరితమైనదన్న అని ప్రావ్దా వ్రాసింది.

ఉత్తర వియత్నామ్‌పై అమెరికా బాంబులు వేయడం విరమించివుంటే, ఏదో ఒక రకమైన సంప్రదింపులు ప్రారంభం కావడానికి సుముఖ వాతావరణం నెలకొనివుండేదని ప్రధాని శాస్త్రి ఉద్ఘాటించారు.

వియత్నామ్‌నుంచి అమెరికా దళాలను "విరమణ" ఉపసంహరించక తప్పదు గదా అని శ్రీ శాస్త్రి అన్నారు.

పక్షే కొందిరోజులలోపు, వారాలలో జరుగబోతున్న చర్చల చరితంగావియత్నాంపై ఏదోఒకవిధమైన సంప్రదింపులు ప్రారంభం

భారత - ఈజిప్టు వాణిజ్యం రెట్టింపు

కైరో, జూన్ 14

భారత - అరబ్ రిపబ్లిక్ దేశాల మధ్య వాణిజ్యం వర్తమాన ఆరిక సంవత్సరంలో సుమారు రెట్టింపు కాగలదని భావించబడుతూ వుంది.



విశాలాంధ్ర

కెనడాలో భారతప్రధానిపర్యటన

ప్రధుర్వాదినేతలు విదేశాలలో పర్యటించడం, ఆయాదేశాలలో వివిధ సమస్యలపై సుహృద్భావాన్ని పెంపొందించుకొనడానికి ప్రయత్నించడం సర్వసాధారణ విషయమే కాని కెనడాలో భారత ప్రధాని పర్యటనకు ప్రత్యేక ప్రాముఖ్యం ఏర్పడింది. అమెరికా అధ్యక్షుడు జాన్సన్ ప్రధాని శాస్త్రిని అమెరికాను సందర్శించ వలసిందిగా ఇచ్చిన ఆహ్వానాన్ని గత ఫిబ్రవరిలో హఠాత్తుగా రద్దుచేస్తూ ప్రదర్శించిన జాగ్రుమోతు వైఖరికి దీనికి కారణం అమెరికా ఖండంలోని ఒక దేశం ఇలాంటి అనుచిత ధోరణి ప్రదర్శించుతున్న సమయంలోనే ఆ ఖండంలోనిదే మైన కెనడాలో పర్యటనను భారత ప్రధాని కొనసాగించుతానని చెప్పారు. అభివృద్ధి నిరోధకులు అమెరికావర్గాల ఒత్తిడిని ఆయన తిరస్కరించారు. అమెరికా మొదటి ధోరణి వలన న్యూయార్క్‌లో ఐరాస ప్రధాన కార్యదర్శితో వియం కార్యక్రమాన్ని కూడా భారత ప్రధాని రద్దు చేసుకోవలసి వచ్చింది

వియత్నామ్ సమస్య విషయంలో భారతప్రభుత్వం ఎంత ఢంగిసలాడుతూ వచ్చినా చివరకు వియత్నామ్‌నుండి అమెరికా సైన్యాలు వైదొలగాలని కోరడమే అమెరికా పాలకులు ఉన్మత్తులవడానికి కారణం. ఆ సందర్భంలో మన ప్రధానీ, విదేశాంగ మంత్రి కూడా పార్లమెంటులో "మన విదేశాంగ విధానం స్వతంత్రమైనది. ఇకముందు కూడా స్వతంత్రంగానే ఉంటుంది." అని స్పష్టం చేశారు.

ఇది దృష్టిలో పెట్టుకొని భారత కెనడాల సంయుక్త ప్రకటనలో వియత్నామ్ సమస్య ప్రస్తావనను పరిశీలించవలసి యుంటుంది.

వియత్నామ్‌లో శాంతిఏర్పడాలంటే సైనిక పరిష్కారమార్గం కూడదని ఉభయ దేశాలూ అంగీకరించడం మంచిదే. అయితే వియత్నాంలో ఈనాడు దురాక్రమణ చేస్తున్న చెవరు? అక్కడ అశాంతికి, సంక్షోభానికి కారకులెవరు? వియత్నామ్‌లో జరిగే హత్యాకాండకు బాధ్యత అమెరికాదే అనీ, అక్కడనుండి అమెరికా లక్షణం తొలగిపోవాలనీ స్వాతంత్ర్య ప్రియులంతా ఎలుగెత్తి కోరుతున్నారు.

ఐతే ఉభయ ప్రధానుల సంయుక్త ప్రకటనలో ఈ విషయమై వెలువడిన భాగాలు పూర్తిగా గర్హింప దగినవి.

"ప్రత్యర్థి వర్గాలు రెండూ తమ దాడులు తగ్గించి తాత్కాలిక యుద్ధ విరమణను చొరవ తీసుకొని యుద్ధ విరమణ శాశ్వతమయేటట్లు ప్రయత్నించగలరని" కా మిరు పురూ అనుకుంటున్నట్లు ఆ ప్రకటనలో వుంది

దురాక్రమణదారుని ఆ దురాక్రమణను ఎదుర్కొనే దేశ ప్రజలనూ ఒకేగాటకట్టి ఉభయులనూ "నీకుడు ఎలించటమనదంగన్న హాస్యాస్పదమైన విషయం మరొకటి ఉండబోదు

ఎక్కడి అమెరికా? ఎక్కడి వియత్నామ్? వియత్నామ్ పాలన సమస్య ఆ దేశ ప్రజల ఆంతరంగిక సమస్య. ఆ దేశ ఆంతరంగిక సమస్యల్లో జోక్యం కలుగచేసుకొనే దేశాన్ని-అది ఎంత బలోపేతమైనదైనా - రన్నితిమిచేయడం ఆ ప్రజల కర్తవ్యం అలాంటి ప్రజలకు హృదయపూర్వక సానుభూతిప్రదర్శించడం స్వాతంత్ర్య ప్రియదేశాల ప్రథమకర్తవ్యం. ఉభయ ప్రధానుల సంయుక్త ప్రకటనలో ఇలా దురాక్రమణను చేసిన వారినీ దురాక్రమణకు గురైనవారినీ ఒకే స్థాయిగా అంకించడం. అందుకు ప్రధాని అంగీకరించడం గర్హ్యం. పైగా అమెరికా విమానదాడుల గురించి కెనడా, భారతదేశాల వైఖరిని పేర్కొంటూ ఏమీ పరిచయం చేయకుండా "హనోయ్‌నుండి సమాధానం వచ్చేందుకు వీలుగా అమెరికా తన విమాన దాడులను మధ్యలో ఆపి వ్యవధి ఇవ్వాలని పియర్సన్ అమెరికాకు చేసిన సూచనకూ విమాన దాడులను పూర్తిగా ఆపాలని భారత దేశం చేసిన సూచనకూ పదాలలో తప్ప పూర్తిగా భిన్నత్వమేమీ లేదని భావింపబడుతుంది 'అని అన్న వాక్యం పూర్తిగా ఆక్షేపణీయం.

దౌత్య వ్యవహారాలలో మర్యాద సూచకమైన పదజాలం ఆపసరమైతే కావచ్చు. కాని. రా మవలంబించిన మూల విధానాలకు అది విపరీతంగా నిందరాదు ప్రధాని శాస్త్రి పత్రికా గోష్ఠులలోను తదితర సందర్భాలలోనూ ఎంత తీవ్రంగా ప్రసంగించినా, ఇలాంటి మెతకదనం చూపడం మన ప్రతిష్ఠకే తీరనిదెబ్బ. కెనడా. భారతదేశ వైఖరులలో వ్యత్యాసం "పదాలలో మార్పు మాత్రమే అనడం ఆత్మవంచనైనా కావాలి లేదా తాము చెప్పేదానికి చిత్తశుద్ధి లేదనైనా శంకించాలి. వియత్నామ్‌లో అమెరికా సైనిక కార్యం మరింత ప్రమాదానికి దారితీయగలదని ప్రధాని శాస్త్రి చేసే హెచ్చరికల విషయను ఉభయ ప్రధానుల సంయుక్తప్రకటనలోనైనా మే మదహరించిన భాగాలు తగ్గించి వేస్తున్నాయి.

అణుపరీక్షలు, భారత, కెనడాల ఆర్థిక సహకారం, నిరాయుధీకరణ విషయాలపై ఉభయదేశాలు మరింత సన్నిహితమయ్యాయని ఈ ప్రకటన స్పష్టం చేస్తున్నది. ఐతే పాకిస్తాన్ విషయంలో కెనడా ప్రధాని భారత దేశంపట్ల ఏమంత ముముఖత చూపించలేదు అన్న సందేహం కల్గుతుంది కామన్వెల్తు దేశాంతర జరుగుతుండగా ఈ విషయాలను ప్రస్తావించడం తగదని, భారతదేశం పటుబట్టడం లేదని వార్తలు వస్తున్నాయి కాని ఆ సంప్రదాయాలను పాకిస్తాన్ ఎన్నడో ఉల్లంఘించింది. పైగా కెనడా పర్యటనలో వెలడైన మరొక విషయం పాశ్చాత్య దేశాలు సహజంగా పాక్ కు అనుకూలంగా ఉన్నాయని ప్రధాని శాస్త్రి గ్రహించడం కామన్వెల్తు ప్రధానుల సభ నాధారంగా చేసుకొని బ్రిటిష్ ప్రధాని చేసిన రాజీ ప్రయత్నాలకు కెనడా కూడా సుముఖమేననే భావంకూడా ఇతరత్రా వెలువడే వార్తలవల్ల తెలుస్తోంది.

వియత్నామ్‌లో అమెరికా దురాక్రమణచర్యలను, పాకిస్తాన్ దురాక్రమణలో అమెరికా ప్రోత్సాహాన్ని నిర్ద్వంద్వంగా ఖండించినపుడే, అమెరికా చర్యలను ఎదుర్కొన్నపుడే భారతదేశ నైతిక ప్రతిపత్తి పెరగగలదు. దౌత్య మర్యాదల పేరిట, సంయుక్త ప్రకటనలో లాము గతంలో వెలువరచిన అభిప్రాయాల నుండి వెనుకంజ వేయడం అప్రతిష్ఠాకరమే కాదు. హానికరం కూడా

ఆహార సమస్యా పరిష్కారానికి ప్రజాశక్తుల చొరవ

ఏ రూపాలు ధరించగలదనే అంశంపై శ్రీ డాంగే వివరణ

ఆహార పరిస్థితి ఎలా తీవ్రం అవుతుందో సెప్టెంబరు నాటికి ఎంతటి తీవ్రస్థితి ఏర్పడుతుందో ఎవరికీ తెలియదు ప్రజాతంత్ర శక్తులన్నీ ఇప్పటినుంచి మేల్కొని ఆ సంక్షోభాన్ని ఎదుర్కొనేటందుకు తగు సన్నాహాలు చేయవలసిందని నేను సూచించాను

నా వ్యాసం పత్రికల దృష్టిలో పడింది. ఎక్కువమంది ఆదరణతో చూశారు. దాని మీద వ్యాఖ్యానించారు. విమర్శించారు. నా ప్రకటనలో ఒక అంశం మీద చాల తీవ్రంగా దాడి జరిగింది. అధ్యంతరాలు వద్దనే వ్రాసినట్టి: "దరిద్రం పెంచేస్తున్నవారం కోటీశ్వరుల దుష్ట దర్యారును ప్రజాకోటులు, ప్రజా న్యాయస్థానులలో ఎదుర్కొనేటందుకు సిద్ధం కావాలి."

ప్రజా రక్షణకై యీ దర్యారు అయి నిర్మాణంచేస్తున్నారు. ఈ దర్యారు ఆయి పూనుకోవలసిన దార్యతను డేప్ యూనియన్లు, కిసాన్ సభలు, తదితర ప్రజాసంస్థలూ ఏర్పరచిన సంగ్రామ సమితులు నిర్వహించాలని వుంటుంది.

'ఫేబ్రిమన్' వగైరా పత్రికలు కమ్యూనిస్టుపార్టీ చిందర వందర అయిపోవడంతో ఎటువంటి కార్యక్రమాన్ని తీసుకోగల స్థితిలో లేవని అన్నారు.

మరి కొందరు విమర్శకులు ఈ కార్యక్రమం అంతర్యద్ధానికి, పోటీ ప్రభుత్వాన్ని ఏర్పరచడానికి పిలుపునిస్తున్నదనీ, అన్నదే సమాజ వ్యతిరేకులూ నేరస్థుల్ని సమర్థించే ఉండుకు ప్రజల న్యాయస్థానాలు ఏర్పడు తాయనీ వ్రాశారు. ఈ వేళ జటువంటి కార్యక్రమం ఇవ్వలేదనీ, వట్టి సుడుకుకు రోగిణి మాత్రమే నన్నారు.

నేను మొదటి విమర్శకుడు వ్రాశారలో కొంత నిజం లేకపోలేదు. వాస్తవంగా, కమ్యూనిస్టుపార్టీ అన్నమాటమీద ప్రజాతంత్ర శక్తుల్ని కలిపివేసినా గడచిన నెలరోజులనాటి పరిస్థితులే ఏర్పడి, ప్రభుత్వానికి సరియైన సమాధానం అయినట్టికి, ప్రజల కలుగచేయగలిగే ఈ మార్పుకి కార్యక్రమాన్ని చేపట్టగల నిర్మాణం లేదు.

అందువలనే ఇప్పటికి దీ దర్యారు అయి నిర్మాణంచేస్తున్నారు. ఏ పక్షపాతమూ వారిది కాదు. అదికూడా ఏదో సందర్భిత పరిస్థితి వలన వైనదే. పార్టీ ప్రాతిపదికమీదనో గడచిన పత్రికా సమావేశ ప్రజాసంస్థల ఐక్య ప్రాతిపదికమీద జరగాలన్నాను

ఇక రెండవ తరహా విమర్శకులు ప్రజల పోస్టులు. ప్రజాస్వామ్యం అన్న మాటల్ని మరి పాడేసి వ్యాఖ్యానిస్తున్నారని విస్తారి ఆధ్యక్షస్థానాలు, పోటీ ప్రభుత్వాన్ని దృష్టిలో పెట్టుకొని నే నామాటలు వ్రాయలేదు అయితే రాజకీయ సిద్ధాంతాలలో ఆ మాటకున్న అర్థం వస్తుంది. అంతవరకు నిజమే

అయితే భారత దేశంలో మాకున్న పరిమిత అనుభవంలోనే ఆ విషయం గురించి వ్రాశాను.

ఈ నాటికి పల్లెటూళ్లలో మరింతగానీ గామంలోగాని ఎవరన్నా సంప్రదాయకారు. మరియు దుర్మార్గత ఇనలపస్తే కుంచిత్తనో, గ్రామపెద్దలో పంచాయితీలేని శిక్ష విధిస్తూ వారు. ఆ శిక్షలను వద్దని అంగీకరించకు అయితే ప్రజలలో ఆ ఆచారం వుంది.

దాన మెవరైనా నేరంచేసినవారికి ఈ విధంగా ఎదురవుతే శిక్ష ఆనరిని గాకపడ్డ ఎక్కువది. మరిదా మనిషూరి, పూర్వేంద్రకు ఒకవిధమైన కోట్టులు అమలాపాలుచేయడం. కొంతకాలం వెలివేయడం వంటివి వా. వు.

అయితే ఈ ప్రజాకోర్టులకి చట్టం అండ లేకపోయినా, అవి అంతర్యుద్ధానికి పోటీ ప్రభుత్వస్థానమనీ ఎన్నడూ అనలేదు.

కొన్ని సమ్మేళనాలు పొంగ పొర్లిన అర్థంచేసుకుని, పొరపాటు అయిన విపరీత భావనం, వాస్తవానికి ఇవ్వే ఇతర నిరసనలో శిక్షించడమనా జరిగి.

1928 లో ఇద్దరు పొంగ పొర్లిన ఎవరు ఒక కార్మిక కోర్టును న్యాయపరిధిపైన దని పోలీసుల పేరుపెట్టి ఆ కోర్టుమధ్యకి ఎదురుపడి వారిమీద దెబ్బలుపడ్డాయి నిర్ణయించి వారిని. దెబ్బలిచ్చారని, కేసు పెట్టి బ్రిటిషు పోలీసులు తరిమి తేరారు

అధికారంలో వుంటే సమస్య వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న అధికారుల కొంచెదేనేటందుకు ప్రజా పుస్తకాలు "మేం" చేయకు చుట్టు వారి కదలనివ్వక పోవడం, వరకూ వచ్చింది.

గత సంవత్సరం కలకత్తాలో దరిద్ర తిన్నే బట్టుచేసుకొని ప్రజల కలగచేయగా "దాడు దాడు దాడు" అంటూ ఒక కార్యక్రమాన్ని ప్రారంభించేశు.

మహానగరాలలో కొన్నిచోట్ల ప్రజలు ఆకలిచే దాగా దరిపులయి వారివద్దనున్న నిలవలు స్వాధీనం పరచుకొని, నిర్బంధముగా దరలను వారికి అమ్మి ఆ దరాన్ని సరుకు స్వంతదారులకు వచ్చివ్వవలసినదిగా జిల్లాకలెక్టరు హామాలాలేగాక ముఖ్యమంత్రి పోలీసుల్ని రప్పించి కట్టేసి వృద్ధిచే దరహా ప్రజలెలో క్రమశిక్షణతో, పూర్వ హక్కుతో వ్యవహరించారు.

గత సంవత్సరం ఢిల్లీలో ఆహారమంత్రి కార్యాలయాన్ని, దొంగబాయి కార్యదర్శుల సంఘ కార్యాలయాన్ని ముట్టడించి, లోపల ప్రవేశించడానికి మేనుకూ దేశ్నుడు దాని అర్థం మేరకు అంతర్యుద్ధం ప్రారంభించకపోవడానికి. వట్టి వాగాడంబరపు నినాదాలను ఇచ్చుకొనడానికి నిలవలను బయటకు లాగడానికై బయటపడేలా చేయడంలో ఇవం రం రెండూ చేయలేదు

పైగా, ఆహారాన్ని నిలవచేయడం హోర్డుదారు అవడం అనేవి సమాజ వ్యతిరేక దర్యారులే దేశరక్షణ నిబంధనలు సమర్థించుకుని శిక్షింప తగిన దర్యారులే వట్టిచేస్తే ప్రకటిస్తాయి.

అయితే ఈ ప్రజాకోర్టులకి చట్టం అండ లేకపోయినా, అవి అంతర్యుద్ధానికి పోటీ ప్రభుత్వస్థానమనీ ఎన్నడూ అనలేదు.

కొన్ని సమ్మేళనాలు పొంగ పొర్లిన అర్థంచేసుకుని, పొరపాటు అయిన విపరీత భావనం, వాస్తవానికి ఇవ్వే ఇతర నిరసనలో శిక్షించడమనా జరిగి.

1928 లో ఇద్దరు పొంగ పొర్లిన ఎవరు ఒక కార్మిక కోర్టును న్యాయపరిధిపైన దని పోలీసుల పేరుపెట్టి ఆ కోర్టుమధ్యకి ఎదురుపడి వారిమీద దెబ్బలుపడ్డాయి నిర్ణయించి వారిని. దెబ్బలిచ్చారని, కేసు పెట్టి బ్రిటిషు పోలీసులు తరిమి తేరారు

అధికారంలో వుంటే సమస్య వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న అధికారుల కొంచెదేనేటందుకు ప్రజా పుస్తకాలు "మేం" చేయకు చుట్టు వారి కదలనివ్వక పోవడం, వరకూ వచ్చింది.

గత సంవత్సరం కలకత్తాలో దరిద్ర తిన్నే బట్టుచేసుకొని ప్రజల కలగచేయగా "దాడు దాడు దాడు" అంటూ ఒక కార్యక్రమాన్ని ప్రారంభించేశు.

మహానగరాలలో కొన్నిచోట్ల ప్రజలు ఆకలిచే దాగా దరిపులయి వారివద్దనున్న నిలవలు స్వాధీనం పరచుకొని, నిర్బంధముగా దరలను వారికి అమ్మి ఆ దరాన్ని సరుకు స్వంతదారులకు వచ్చివ్వవలసినదిగా జిల్లాకలెక్టరు హామాలాలేగాక ముఖ్యమంత్రి పోలీసుల్ని రప్పించి కట్టేసి వృద్ధిచే దరహా ప్రజలెలో క్రమశిక్షణతో, పూర్వ హక్కుతో వ్యవహరించారు.

గత సంవత్సరం ఢిల్లీలో ఆహారమంత్రి కార్యాలయాన్ని, దొంగబాయి కార్యదర్శుల సంఘ కార్యాలయాన్ని ముట్టు

సమస్యల పరిష్కారానికి బలప్రయోగం తగదు

భారత - కెనడా సంయుక్త ప్రకటనలో ఉద్ఘాటన

అట్టావా, జూన్ 14

సమస్యల పరిష్కారానికి బలప్రయోగం తగదని భారత - కెనడా ప్రధానులు నేడొక సంయుక్త ప్రకటనలో నొక్కి చెప్పారు.

భారత ప్రధాని శ్రీ శాస్త్రి గత బుధవారం నుండి ఒటావాలో జరుపుతున్న కెనడా పర్యటన నేటితో ముగిసిన సందర్భంగా ఈ సంయుక్త ప్రకటన విడుదల చేయబడింది.

వియత్నాం, నిరాయుధీకరణ, ఐక్యరాజ్య సమితి వివాదాల పరిష్కారానికి బలప్రయోగం తగదనే విషయం, ఆర్థికాభివృద్ధి లాంటి అంశాలపై ఉభయ దేశాల నాయకుల మధ్య ఏకాభిప్రాయం ఉన్నట్లు ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

(తరువాత నిన్న ప్రస్తుతం ఇవ్వాం-వి.సం.)

ఇతర సమస్యలపై భారత, కెనడాల వైఖరి ఒకే విధంగా లేకపోయినప్పటికీ పూర్తిగా విన్నంగా లేదని తెలిపారు.

వియత్నాం సమస్యపై సంప్రతింపులు ప్రారంభించడానికి వీలుగా, యుద్ధ విరమణ జరగడానికి తిరిగి కృషి ప్రారంభించాలని ఉభయ దేశ ప్రధానులూ ఈ సంయుక్త ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

సైనిక పరిష్కారం తగదు

వియత్నాం సమస్యా పరిష్కారానికి సైనిక మార్గాలు ఆదరణపాత్రంగానీ, అభినందనీయ మయినవిగానీ కావని వీరు ఉభయులూ ఉద్ఘాటించారు. వియత్నాం ప్రజలకైనా సైనికానికి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు లభించే విధంగా పరిష్కారాన్ని సాధించేందుకు కృషి సల్పాలని వక్కాణించారు.

వియత్నాంలో ప్రత్యర్థివర్గాలవారు ఇరువురూ తమ దాడులను తగ్గించి చర్చాలకు యుద్ధవిరమణకు పూనుకోవలసినదిగా, యుద్ధవిరమణాశ్యకం అయ్యేంతవరకు ప్రయత్నించగలరని ఈ మిత్రులూ అనిపిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఉత్తర వియత్నాంపై అమెరికా విమాన దాడులను నిలిపి వేయాలని ఈ ప్రకటనలో కోరలేదు. విమానదాడులను నిలిపివేయాలన్న విషయంలో ఉభయదేశాల మధ్య మౌలికమైన భేదాభిప్రాయాలు లేకపోయినప్పటికీ తమ మిత్రద్వేషమైన అమెరికాను బాహాటంగా వ్యతిరేకించజాలదని కెనడా భావిస్తున్నది.

వియత్నాంలో పూర్తియుద్ధవిరమణ సాధించడానికి అమెరికా విమానదాడులు నిలిపివేయడం అత్యవసరమయిన ప్రధానవర్యత కాగలదనీ, యుద్ధ విరమణ జరిగితే సముచితమైన అంతర్జాతీయ హామీలద్వారా ఒప్పందానికి రావచ్చునన్న భారతదేశ అభిప్రాయాన్ని కెనడా గుర్తించింది.

హనోయ్‌నుండి సమాధానం వచ్చేందుకు వీలుగా అమెరికా తన విమానదాడులను మధ్యలో ఆపి వ్యవధి ఇవ్వాలని పియర్సన్ అమెరికాకు చేసిన సూచనకూ, విమానదాడులను పూర్తిగా ఆపాలని భారతదేశం చేసిన మాటనకూ పార్టీలో తన పూర్తిగా భిన్నత్వ మేమీలేదని భావించబడుతున్నది.

చైనాతో నేడు భారతదేశం ఎదుర్కొంటున్న సరిహద్దు వివాదంపట్ల కెనడా పాలు పూతిని పునరుద్ఘాటిస్తూ ఈ సంయుక్త ప్రకటనలో తిరిగి మరొక స్వయం పియర్సన్ భారత వైఖరిని సమర్థించారు.

కొలంబో ప్రకటనం ప్రాతిపదికపై చైనా భారతదేశంతో సంధానమవు అంగీకరించగలదన్న ఆశాభావాన్ని ప్రకటించారు.

భారత-పాకిస్తాన్ సమస్యలపై ఎల్లప్పుడూ తటస్థ వైఖరిని అవలంబిస్తున్నట్లు ఇదివరకే కెనడా ప్రకటించి ఉన్నదృష్ట్యా కశ్మీర్ ప్రాంతంపై పాక్‌దురాక్రమణను గురించి ఈ ప్రకటనలో కెనడా తనఅభిప్రాయాన్ని తెలుపాలని భారతప్రభుత్వం పట్టుపట్టలేదు.

కామన్వెల్తు దేశాలకు సంబంధించిన సమస్యలను గురించి మరొక కామన్వెల్తు దేశంతో కలిసి చేసే సంయుక్త ప్రకటనలో ప్రస్తావించడం సముచితం కాదన్న సంప్రదాయానికి భారతదేశం కట్టుబడి ఉండాలని నిర్ణయించుకోవడం ఇందుకు ఒక కారణం.

పాకిస్తాన్ గత సంవత్సరం చేసినట్లుగానే తనకు భారతదేశంతో గల వివాదాలను కామన్వెల్తు సమావేశంలో తిరిగి దొంగదాటుగా ప్రవేశపెట్టడానికి చేసే యెత్నాలను కొనసాగకుండా చేయాలన్నది కెనడ కారణం.

ఈ సంయుక్త ప్రకటనలో ప్రత్యేకించి పాకిస్తాన్‌నుగురించి పేర్కొనకపోయినప్పటికీ, సరిహద్దు వివాదాల పరిష్కారం విషయంలో బలప్రయోగం కూడదన్నసూత్రం పాకిస్తాన్‌కు కూడా వర్తిస్తుందని భారతీయ పరిశీలకులు భావిస్తున్నారు.

చైనా అణు పరీక్షలు

ప్రధాన ప్రతిపాదనకు వ్యతిరేకంగా చైనా సాగిస్తున్న అణ్వస్త్ర పాటవ పరీక్షల పట్ల ఉభయదేశాల ప్రధానులు తమ ప్రకటనలో తీవ్రాందోళన వ్యక్తం చేశారు

అణ్వస్త్ర వ్యాప్తి నిరోధానికి ప్రస్తుతం కొనసాగుతున్న కృషికి చైనా పాటవపరీక్షలు అవరోధంగా పరిణమించినట్లు భావించారు.

అణ్వస్త్ర ఉత్పత్తికి సాంకేతికంగా అవసరమైన సాధన సంపత్తి, శక్తి సామర్థ్యాలన్నింటినీ కలిగి వున్నప్పటికీ అణుశక్తిని కేవలం శాంతి ప్రయోజనాలకు తప్ప ఇతర వాటికి వినియోగించరాదని భారతదేశం తీసుకున్న నిర్ణయంవల్ల ఈ ప్రకటనలో వియర్సన్ ప్రత్యేకించి తన సంతృప్తిని ప్రకటించారు.

మాస్కోలో జరిగే అణ్వస్త్ర పరీక్షలను కూడా నిరోధించడానికి త్వరిత గతిని చర్యలు తీసుకోవాలని ఈ ప్రకటనలో ఉభయ దేశాల ప్రధానులు కోరారు. ఇందుపై కట్టుదిట్టమైన అంతర్జాతీయ కంట్రోలు క్రింద సమగ్ర సంపూర్ణ నిరాయుధీకరణ లక్ష్యసాధనకై జరిగే కృషికి వీరిరువురూ తమపూర్తి సహకారాన్ని మద్దతునూ పునరుద్ఘాటించారు.

మిత్రరాజ్య సమితిని ప్రస్తుతం ఎదుర్కొంటున్న పరిస్థితిని ప్రస్తావించి ఐ.రా.స. సమర్థవంతంగా పనిచేయడానికి అతిజాగరూకతగా వున్న చిక్కులన్నీ సమసి పోగలవన్న ఆశాభావాన్ని ప్రకటించాడు.

గోల్డ్‌వాటర్ యుద్ధోన్మాదం

వియత్నాం సమస్యను సైన్యానికే వదలాలట!

వాషింగ్టన్, జూన్ 14

తాను అమెరికా అధ్యక్షుడైతే వుంటే, అమెరికన్ దళాలకు నిజంగా వియత్నాంరంగంలోకి ప్రవేశపెట్టవుదేవాడనుగానని. వై మానిక శక్తితోనే ఆ సమస్యను అమెరికా తేల్చి వుండేదానని బ్యారీ గోల్డ్‌వాటర్ నేడు ఒక పెరిలిక్ గోష్ఠిలో చెప్పాడు.

ఉత్తర వియత్నాం రాజధాని హనోయిపై బాంబులు వేయకుండా వదిలివేయడం తప్పని ఆయన అన్నాడు.

టాన్సన్ సైనిక వ్యవహారాల్లో వేలు పెట్టడం మానుకోవాలి. ఆ వ్యవహారాన్ని పూర్తిగా సైన్యానికే అప్పగించాలి. అని గోల్డ్‌వాటర్ చెప్పాడు.

దక్షిణ వియత్నాం విముక్తికి మిత్ర దేశాల వాలంటీర్లు

సహేతుకమేనని హనోయ్ స్పష్టీకరణ

మాస్కో, జూన్ 14

ఉత్తర వియత్నాంనుండిగాని, యితర మిత్రదేశాలనుండిగాని, తమకు సహాయంగా వాలంటీర్లను రప్పించుకొనే హక్కు దక్షిణ వియత్నాం ప్రజానీకానికి పూర్తిగా వుంది అని హనోయ్ ప్రభుత్వ విదేశాంగ శాఖ జారీ చేసిన ఒక ప్రకటన నేడు మాస్కోలో ప్రచురించబడింది.

అయితే అక్కడ ప్రత్యక్షంగా పాల్గొనేటందుకు అమెరికా సైన్యాలు సిద్ధపడుతున్న దృష్ట్యా, దక్షిణ వియత్నాం ప్రజలు ఈ విధమైన చర్య తీసుకోవడం సమర్థనీయమే అవుతుంది. అని ఆ ప్రకటనలో స్పష్టీకరించబడింది.

పెకింగ్‌లో ప్రకటన

వియత్నాం పట్ల అంతర్జాతీయ సంప్రదాయ సమితి కార్యదర్శివర్గం ఆగ్నేయాసియా హాలాంగ్ క్వాక్ వియట్ పేర యీ రోజు పెకింగ్ పత్రికల్లో ఒక విజ్ఞప్తి వెలువడింది. దక్షిణ వియత్నాం ప్రజలకు అండగా వాలంటీర్లనూ ఆయుధాలనూ పంపవలసిందిగా ఆయన యీ ప్రకటనలో మిత్రదేశాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

శ్రీ కొండా లక్ష్మన్ ఎన్నిక

చిన్నకొండూరు నియోజకవర్గంనుండి

హైదరాబాద్, జూన్ 14

మాజీ రాష్ట్రమంత్రి శ్రీ కొండా లక్ష్మన్ నల్గొండజిల్లా చిన్న కొండూరు నియోజకవర్గం నుండి రాష్ట్ర శాసనసభకు నిన్న జరిగిన ఉప ఎన్నికలో 27వేలఓట్ల మెజారిటీతో నెగ్గారు.

ఈయనకు మార్క్సిస్టు కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ కె. జగన్మోహనరెడ్డి ముఖాముఖి పోటీ చేశారు.

దినేష్‌సింగ్ ఆగ్నేయాసియా పర్యటన పూర్తి

న్యూఢిల్లీ, జూన్ 14

ఆగ్నేయాసియా దేశాలయిన జపాన్, ఫిలిప్పీన్స్, కాంబోడియా, థాయిలాండ్, లావోస్‌లలో తన పర్యటనను పూర్తిచేసుకొని భారత విదేశాంగశాఖ సహాయ మంత్రి శ్రీ దినేష్‌సింగ్ ఢిల్లీ చేరుకున్నారు.

ఈ ప్రాంతంలో భారత దేశపు గౌరవ ప్రతిష్ఠలు పెరుగుతుండటం తనకు సంతోషాన్ని కలిగించిందని ఆయన పాలం విమానాశ్రయంలో తనను కలుసుకున్న పత్రికా విలేకరులతో అన్నారు.

ఆసియా వ్యవహారాలలో భారత దేశం ఇంకా ఎక్కువ ప్రముఖ పాత్రను వహించ గలదని అదేశాలు ఆశిస్తున్నాయని అన్నారు. నెహ్రూ తీసుకున్నట్టి చొరవ కొనసాగుతుందని, తమసమస్యల పరిష్కారానికి భారత దేశం మార్గం చూపించగలదని ఆ దేశాలు భావిస్తున్నాయని అన్నారు.

క్రియాశీల వైఖరితో ముందుకుగువెళ్తే ఈదేశాలు మనతో సహకరిస్తాయని తెలిపాడు.

కాంబోడియా మినహా మిగతా దేశాలన్నీ ఆసియా-ఆఫ్రికా మహాసభలో మలేషియా ప్రాతినిధ్యాన్ని బలపర్చాయని అన్నారు.

లావోస్, కాంబోడియాలు సోవియట్ ప్రాతినిధ్యాన్ని బలపర్చాయని జపాన్, థాయిలాండ్‌లు ఇంకా ఒక నిర్ణయానికి రాలేదని వివరించారు.

వియత్నాం సమస్య శాంతియుతంగా పరిష్కారం కావాలని ఈ దేశాలన్నీ కోరుతున్నాయని తెలిపారు.

ఉత్తర వియత్నాంపై అమెరికా విమాన దాడులు ఆగుతాయని ఆశిస్తున్నానని అన్నారు.

శ్రీ రఘురామయ్య అస్వస్థత

ఉపరాష్ట్రపతి పరామర్శ

న్యూఢిల్లీ, జూన్ 14

కేంద్ర రక్షణ సహాయమంత్రి శ్రీ కొత్త రఘురామయ్యగారు గత వారం రోజులనుండి కొద్దిగా అస్వస్థులుగా వున్నారు.

ఆయన స్థానిక వెల్లింగ్టన్ నర్సింగ్ హోంలో చికిత్స పొందుతున్నారు

ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్ నేడు ఆయనను పరామర్శించారు.

ఇతర దేశాల ఆంతరంగిక వ్యవహారాల్లో అమెరికా జోక్యం

ప్రపంచ శాంతికి భంగకరమని టిటో - ఉల్‌బ్రిక్ట్ సంయుక్త ప్రకటనలో హెచ్చరిక

బెర్లిన్ జూన్ 14

వియత్నాంలోనూ, డొమినికన్ రిపబ్లిక్‌లోనూ అమెరికా జోక్యం ప్రపంచ శాంతికి తీవ్ర ప్రమాదాన్ని కలిగించుకున్నది అని యుగోస్లావియా అధ్యక్షులు మార్షల్ టిటో, రూమ్పు జర్మనీ అధ్యక్షులు వాల్టర్ ఉల్‌బ్రిక్ట్ నేడు విడుదల చేసిన ఒక సంయుక్త ప్రకటనలో తెలియచేశారు

గతవారం మార్షల్ టిటో రూమ్పు జర్మనీలో అధికారికపర్యటన జరపడం జరిగింది. జర్మన్ నాయకులతో సంప్రదింపులు జరిపారు.

శాంతియుత సహజీవన విధానం ప్రాముఖ్యతను ఉభయదేశాల నాయకులూ యీ ప్రకటనలో నొక్కి చెప్పి, జాతీయ విముక్తి పోరాటాలకు తమ అండదండలను ప్రకటించారు.

"శాంతి సాధనకోసం నిరవకాశం ప్రజల స్వాతంత్ర్యంకోసం పోరాటం కోసం జరిపే క్రియాశీలమైన కృషిద్వారానే అంతర్జాతీయ కమ్యూనిస్టు, కార్మికోద్యమ ఐక్యత సాధించబడగలదని వారు యీ ప్రకటనలో తెలియజేశారు.

వియత్నాం, డొమినికన్ రిపబ్లిక్‌లలోనూ, కాంగో ప్రజల అంతరంగిక వ్యవహారాలలోనూ అమెరికా జోక్యాన్ని వారు ఖండించారు.

ఎట్టిమ జర్మనీలో సైనిక తత్వ ప్రతీకార వాదులు తలెత్తడం యూరప్‌ఖండంలో శాంతి భద్రతలకు ప్రధాన అవరోధంగావుందని తెలియజేశారు.

తప్పని జర్మనీకి అణ్వస్త్రాలను సమకూర్చే ప్రయత్నాలను ఖండిస్తూ, నిరిక్షిప్తమైన రాజకీయ వ్యవస్థను గల రెండు జర్మన్ దేశాలు ఉనికిని గుర్తించడం ఒక్కటే జర్మనీ సమస్య పరిష్కారానికి మార్గమని వారు ప్రకటించారు.

ప్రధాని శాస్త్రి హెచ్చరిక

(! వ పేజీ తరువాయి)

కావచ్చునని ఆయన అన్నారు.

ప్రధాని శాస్త్రి కామన్వెల్తు ప్రధానులసభను, అల్జీర్సు మహాసభను దృష్టిలో పెట్టుకొని పై మాటలు చెప్పినట్లు రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

వియత్నామ్‌లో ప్రత్యక్ష జోక్యానికి చైనా దిగకపోవచ్చునని ఆయన అన్నారు.

చైనా అణ్వస్త్ర పరీక్ష జరిపినప్పటికీ భారతదేశం అణ్వస్త్ర ఉత్పత్తికి ఉద్యమించబోదని ఆయన ప్రకటించారు.

భారతదేశం అతిశీఘ్ర విధానాన్ని విడనాడే సమస్యలేదని ఆయన ఉద్ఘాటించారు.

అమెరికాపై ప్రధాని శాస్త్రి విమర్శ

అట్టావా పత్రికా గోష్ఠి వివరాలు

అట్టావా, జూన్ 14

వియత్నామ్ యుద్ధంలో అమెరికా సైన్యం ప్రత్యక్షంగా దిగడం తీవ్రపరిణామాలకు దారితీయవచ్చునని ప్రధానిశాస్త్రి నేడిక్కడ పత్రికా గోష్ఠిలో హెచ్చరించారు.

వియత్నామ్ యుద్ధవిరమణను సాధించి సంప్రతింపులను ప్రారంభించాలని, అసమస్యను సైనికంగాకాక రాజకీయంగా మాత్రమే పరిష్కరించవలసి వుంటుందని ఆయన వక్కాణించారు.

అమెరికా ఈమధ్య కొద్దిరోజులపాటు ఉత్తర వియత్నామ్‌పై విమానదాడులు నిలుపుదాయడం హర్షణీయమే అయినా, ఆ దాడులు విమాన దాడులను నిలుపుచున్నట్లు ముందుగా అమెరికా ప్రకటించక పోవడంవల్ల, కలుగ వలసిన సత్ఫలితం కలుగ లేదని శ్రీ శాస్త్రి అన్నారు.

గత నెల రోజులలోగా వియత్నామ్ సమస్యలో సంబంధం గల ఎక్షలన్నింటి వైఖరి మరింత చిర్రబిగిసినదని శ్రీ శాస్త్రి పేర్కొన్నారు.

వియత్నామ్‌పై జరిగే దర్యలో పార్లానే తన ప్రతినిధివర్గంలో వియత్‌కాంగ్‌కు కూడా ప్రాతినిధ్యం కల్పించే స్వేచ్ఛ హనోయ్‌కు ఒక గాలని కెనడా దేశాంగమంత్రి మార్టిన్ సూచన చరిశీలించగలదని శ్రీ శాస్త్రి అన్నారు.

చైనా భారతదేశంపై దాడిచేసిన కారణంగా తాము అలీన విధానాన్ని విడనాడబోమని నిజాయితీ ఇస్తుమ అనేక దేశాలు కొత్తగా అలీన విధానాన్ని చేపట్టుకున్నాయని శ్రీ శాస్త్రి అన్నారు.

ఉత్తర, దక్షిణ వియత్నాంలు రెండు సమైక్యం కావాలని, ఆ రెండు రాజ్యాల వ్యవహారాలలో ఇతరదేశాల జోక్యం మంచిది కాదని శ్రీ శాస్త్రి ప్రకటించారు.

దక్షిణ వియత్నాం నుంచి అమెరికా బలాల ఉపసంహరణ ఎప్పుడో ఒకప్పుడు తప్పదని ఆయన అన్నారు.

గోవాను బలవంతంగా ఆక్రమించుకొన్న భారతదేశం సరిహద్దు సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని ఎలా వాదించగలుగుతుందని ఒక కెనడా విలేకరి ప్రశ్నించగా, రెండు స్వతంత్ర రాజ్యాల మధ్య గల సరిహద్దు వివాదాలు, వలస స్థావరాలు ఒకటి కాదన్న విషయం స్పష్టంగా గుర్తించాలని శ్రీ శాస్త్రి వక్కాణించారు.

అల్జీరియాలో పోర్చుగీస్ వలస ప్రాంతాలను విముక్తిచేసే హక్కు అల్జీరియా ప్రజలకు కలదని భారతదేశం వక్కాణిస్తున్న సంగతిని శ్రీ శాస్త్రి ఆ విలేకరికి గుర్తుచేశారు.

సిఫ్రా సమీపంలో మషోరా వద్ద ఒక కొండ కొంత మీద నుండి బొగ్గు నూడ్చుతుండగా లోతుగ ఒక చెరువులో పడడంవల్ల ఇద్దరు స్త్రీలు, ఒక పురుషుడు చనిపోయారు.

ప్రపంచంలోకెల్లా పెద్ద ఔషధ ఫ్యాక్టరీ హైదరాబాద్‌లో స్థాపన

హైదరాబాద్, జూన్ 13

ప్రపంచంలోకెల్లా పెద్దదైన మిశ్రమ ఔషధాల ఫ్యాక్టరీని, రష్యా సహకారంతో ఇక్కడ నిర్మిస్తున్నామని రాష్ట్ర ఆర్థిక, పారిశ్రామిక మంత్రి శ్రీ యస్. చెన్నారెడ్డి నేడిక్కడ వెల్లడించారు. నల్లగుట్ట, ఏడుమిస్టు ప్రదేశాలలో, వివరాలేవనూ, కుషుగ్యాధారి వివరాలేవనూ మొదలగు పదహారు రకాలయందుకు యీ ఫ్యాక్టరీలో తయారవదాన్నిబట్టి యిది సాధారణ ఫ్యాక్టరీ అనిచెప్పవచ్చు. అని ఆయన అన్నారు.

ఈ ఫ్యాక్టరీలో ఆమ్పిరకాల మందులూ మొత్తం 900 టన్నులు ఉత్పత్తి అవుతాయి

సోవియట్ రష్యాలోకూడా దీనితో పోటీ పడగల ఫ్యాక్టరీ లేదు.

అయితే ఏడు టన్నుల మధ్యరకపు ఔషధాలను కూడా యీ ఫ్యాక్టరీ ఉత్పత్తిచేస్తుంది.

సుమారు 250 ఎకరాలభూమి ఈ ప్రాజెక్టు దగ్గరగా కొన్ని ఉపపరిశ్రమల స్థాపనకు కేటాయించామని, ఆంధ్రప్రదేశ్ కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్టు సంఘ వార్షిక మహాసభకు ప్రారంభోత్సవం జరుపుకూ మంత్రి చెప్పారు

మదురై జౌళి మిల్లు మూత

కార్మికులపై కంపెనీ కక్ష

మదురై జూన్ 14

మదురై మీనాక్షి మిల్లులోని వీవింగ్ విభాగంలో కంపెనీ యజమానులు నిన్నటినుండి లాకౌట్ ప్రకటించారు.

తమతోటి కార్మికులు ఆరుగురిని కంపెనీ అక్రమంగా తొలగించినందుకు నిరసనగా కార్మికులు ప్రారంభించిన బైఠాయింపుసమ్మెకు వ్యతిరేకంగా మేనేజిమెంటు యీ చర్య తీసుకున్నది.

మిలులోని యీ విభాగంలో మొత్తం కార్మికుల సంఖ్య 131.

జూలై 12న నిరసనదినం

కేరళ ప్రాథమికోపాధ్యాయ మహాసభ తీర్మానం

ఎర్నాకుళం, జూన్ 13

కేరళ ప్రభుత్వ ప్రాథమికోపాధ్యాయుల రెండు రోజుల రాష్ట్ర మహాసభ నేటితో ముగిసింది.

గత జనవరి 11 న పారాలు చెప్పడం నిలిపివేస్తూ చేసిన సమ్మెలో పాల్గొన్న వారి మీద క్రమశిక్షణ చర్య తీసుకొనుటకు, ఒక రోజు వేతనాన్ని కోసివేయుటను ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ జూలై 12 న నిరసనదినం జరపాలని మహాసభ తీర్మానించింది.

మహాసభ తీర్మానం ప్రకారం ఉపాధ్యాయ సంఘ వెయ్యి మంది ప్రతినిధులు, జూలై 12 న నిరసనసభ జరిపి ప్రభుత్వ నిర్ణయానికి నిరసనగా తీర్మానం చేసి, దానిని ప్రభుత్వ గవర్నరుకు పంపారు. సలహాదారుకు ప్రధాన మంత్రికి కేంద్ర విద్యామంత్రికి పంపుతారు.

కచ్‌రాన్ వివాదం

విల్సన్ తరఫున మరికొన్ని వివరణలు

శ్రీ యూతో బ్రిటిష్ హైకమిషనర్ భేటీ

న్యూఢిల్లీ, జూన్ 14

బ్రిటిష్ హైకమిషనర్ జాన్‌స్టీమన్ నేడు యిక్కడ భారత ప్రభుత్వ విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ సి. యస్. యూను కలుసుకొని సంభాషించారు.

కచ్‌రాన్ వివాదంలో బ్రిటిష్ ప్రతిపాదనలపై ఆయన మరికొన్ని వివరణలను అందజేసినట్లు భావిస్తున్నారు.

ఈ వివరణలను కేంద్రమంత్రివర్గ అత్యవసర కమిటీ సమావేశంలో చర్చించారు.

ఈ సమావేశానికి హోంమంత్రి శ్రీనందా, విదేశాంగమంత్రి శ్రీస్వరణ్‌సింగ్ రక్షణమంత్రి శ్రీదాస్, మాత్రమే హాజరైనారు. మిగతా మంత్రులెవ్వరూ రాజధానిలో లేరు. ప్రధాని కెనడా పర్యటనలో వున్నారు.

కచ్‌రాన్ వివాదం సందర్భంగా యదాపూర్వస్థితి పునరుద్ధరణ అనే ప్రాతిపదికపై పోరాడ విరమణ సాధించే ప్రయత్నంలో కొంత అభివృద్ధి కలిగిందని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. అయితే ఆ అభివృద్ధి స్వరూప స్వభావాలేమో వారు వివరించడం లేదు.

ఈ పరిణామాలను ఎప్పటి కప్పుడు విదేశ పర్యటనలోవున్నప్రధానికి తెలియజేస్తున్నారు.

ప్రదేశ్ స్వర్ణకార మహాసభ

జూలై 4 న విజయవాడలో

విజయవాడ, జూన్ 14

ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సమ్మేళన మహాసభలు విజయవాడలో 1965 జూలై, 4, 5 తేదీలలో జరుగనున్నవి. ఈ మహాసభలలో ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖామాత్యులు శ్రీ వి. వి. గురుమూర్తి, రాష్ట్ర .. యస్. వరప్రసాదరావు శ్రీ రాజ్యం శ్రీరామమూర్తిగార్లు, అఖిల భారతీయ స్వర్ణకారసంఘ నాయకులు, శ్రీయుతులు భవానీశంకర్ ఆచారాంపోసీ, ప్రధాన కార్యదర్శి అనిల్‌దాస్, ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సమ్మేళన నాయకులు శ్రీయుతులు ఆరాయుల అప్పారావు, యం. గోవిందదాసు, వై. యస్ రావు యస్. వీరాచారి డి. యస్. ప్రకాశరావు, గాదాల సత్యనారాయణ, యం. రామమూర్తి, యస్. యస్. శేఖర్‌గార్లు, రాష్ట్రాధ్యేతర నాయకులు పాల్గొన వున్నారని ఆహ్వాన సంఘం తరపున శ్రీ మహాసభ మల్లికార్జున రావుగారు తెలియజేస్తున్నారు.

కామన్వెల్తు ప్రధానుల సమావేశం గురువారం ప్రారంభం

లండన్, జూన్ 14

కామన్వెల్తు ప్రధానులసభ లండన్‌లో గురువారం మార్లబోరోవనంలో ప్రారంభమౌతుంది 9 రోజులపాటు జరిగే ఈ సమావేశంలో వియత్నాం యుద్ధం, పాలేషియా సమస్య, దక్షిణ రొడీషియామొదలైన అనేకసమస్యలు గురించి చర్చలు జరుగుతాయి.

పాకిస్తాన్‌కు పశ్చిమ రాజ్యాల వత్తాసు

కెనడా పర్యటన ఫలితంగా ప్రధాని శాస్త్రికి కలిగిన భావం

అట్టావా, జూన్ 14

పశ్చిమరాజ్యాలు ఎల్లప్పుడూ పాకిస్తాన్ పక్షమే వహిస్తాయన్న భావం ప్రధానిశాస్త్రికి కెనడా పర్యటన ఫలితంగా కలిగినదని పి. టి. ఐ. ప్రత్యేక విలేకరి తెలుపు న్నారు.

కచ్‌రాన్ ప్రాంతంలో అమెరికన్ ఆయుధాలతో పాకిస్తాన్ దురాక్రమణ చర్యలకు పాల్పడినప్పటికీ, పశ్చిమరాజ్యాలు తటస్థ ముసుగుక్రింద పాకిస్తాన్‌పక్షమే వహిస్తుండడ ప్రధాని శాస్త్రికి విస్మయం కలిగించినదట.

పాకిస్తాన్‌తో భారతదేశానికుగల వివాదాలలో పశ్చిమ రాజ్యాల తొడ్పాటుపొందడం ఆనందకరం అన్న నిశ్చయానికి శ్రీ శాస్త్రివచ్చినట్లు తెలుస్తున్నది.

పాకిస్తాన్‌ను బలపర్చడంలో బ్రిటన్, కెనడా, అమెరికా దేశాలు ఒకటిగా వున్నాయని తేలింది.

టెలివిజన్ సర్వీసు అభివృద్ధికి సలహా సంఘం యేర్పాటు

న్యూఢిల్లీ జూన్ 14

ఉన్నత అంతర్జాతీయ ప్రమాణాల కనుగుణంగా దేశంలో టెలివిజన్ సర్వీసును అభివృద్ధిచేయడానికి ఆలిండియా రేడియో సలహా సంఘాన్ని యివ్వడానికి ప్రభుత్వం ప్రణాళికలో ఒక సంఘాన్ని నియమించింది.

రక్షణ మంత్రిత్వశాఖ శాస్త్రీయ సలహాదారు డాక్టరు యస్. భగవంతం యీ కమిటీకి అధ్యక్షుడుగా వుంటారు. ఈయన సాంకేతిక సలహాదారుగా వుంటారు.

మైసూరులో హైస్కూలు ఉపాధ్యాయుల పని భారం తగ్గింపు

బెంగుళూరు జూన్ 14

మైసూరు ప్రభుత్వం హైస్కూలు ఉపాధ్యాయుల పని భారాన్ని తగ్గించడానికి నిశ్చయించింది. వారంలో 30 పిరియడ్లు పనిచేసే వారు యికనుండి 26 పిరియడ్లు మాత్రమే పని చేస్తారు. ఈ నిర్ణయం జూలై ఒకటి నుండి అమలులోనికి వస్తుంది.

యస్. యస్. యస్. సి. పరీక్షల ఉత్తీర్ణతాన్ని పెంచడానికి విద్యలో గుణాత్మకమైనమార్పు తీసుకురావడాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం చేయడం జరిగింది.

పారిశ్రామిక ఎస్టేట్లు అమ్మివేస్తారట

రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ చెన్నారెడ్డి వెల్లడి

హైదరాబాద్, జూన్ 14

రాష్ట్రంలోని పారిశ్రామిక ఎస్టేట్లను వాయిదాలపై డబ్బు చెల్లించే పద్ధతితో పరిశ్రమదారులకు అమ్మివేయడానికి ప్రభుత్వం నిర్ణయించిందని రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ చెన్నా రెడ్డి నేడిక్కడ వెల్లడించారు. కొత్త పారిశ్రామిక ఎస్టేటును నెలకొల్పడం అంటూ వుండదు. ఒక్కొక్క జిల్లాలో ఐదేసి చొప్పున ఎకరాల చొప్పున భూమిని పరిశ్రమల కోసం కేటాయించి, తదనుగుణంగా అభివృద్ధి పరచడం జరుగుతుంది అని ఆయన చెప్పారు.

ఈప్రాంతాలలో పరిశ్రమాభివృద్ధికి అవసరమైన విద్యుచ్ఛక్తి, నీరు, రోడ్లు మొదలైనవాటి కోసం ప్రభుత్వం డబ్బు పెట్టుబడి పెడుతుంది. దేశం మొత్తంపైన మిశ్రమ రాష్ట్రాల మధ్య వ్యత్యాసాలను తొలగించడం ఎలాఅవసరమో అదే విధంగా ఒక్కోరాష్ట్రంలోని వివిధజిల్లాల మధ్య వ్యత్యాసాలను తొలగించడం కూడా అవసరం అని ఆయన చెప్పారు.

పరిశ్రమల ఉద్యోగుల మహాసభకు ప్రారంభోత్సవం జరుపుకూ మధ్యరకం పరిశ్రమలంటే తనకు అర్థంకావడంలేదని శ్రీ చెన్నారెడ్డి అన్నారు. మనవనరులను, శక్తినీ అంతటినీ మూలపరిశ్రమలకు వినియోగించామనీ కాని అవి అంత ఉత్సాహాన్ని కలిగించలేకపోతున్నాయనీ. అయినప్పటికి వాటి నిర్మాణం కొనసాగించ వలసిందేనని కూడా ఆయన చెప్పారు.

లఘుపరిశ్రమల విషయంలో, కేంద్ర విధానం ప్రోత్సాహకరంగా లేదనీ, అన్ని రాష్ట్ర ప్రభుత్వాలూకూడా అదేవిధంగా ఆలోచిస్తున్నాయనీ మంత్రి చెప్పారు. కాని యీ సమస్యగను తిరిగి ఆలోచించవలసిందిగా కేంద్రాన్ని అభ్యర్థించామని కూడా ఆయన చెప్పారు.

విదేశీ మారకం, ముడి వస్తువుల కేటాయింపు విషయాలలో రాష్ట్రాలకు మరింత ఎక్కువ అవకాశాలు కలుగచేయాలని ప్లానింగ్ కమిషన్‌ని అర్థించామని కూడా ఆయన చెప్పారు. లఘు పరిశ్రమలకు ముడి పదార్థాల కేటాయింపు చాలా ఎక్కువగా జరగాలని కూడా మంత్రి వ్యక్తం చేశారు.

పంజాబును అనుసరించాలి

ఆయన యింకా యీ క్రింది విధంగా చెప్పారు: "పంజాబు రాష్ట్రం ఒక్కటే లఘు పరిశ్రమలవిభాగంలోముందుకువురోగిమిస్తోంది. అక్కడ తలసరి ఆదాయం అమేరకు పెరిగింది. రాష్ట్రంలో సంపద కొద్దిమందివద్ద మాత్రమే కేంద్రీకృతం కాకుండా, అందరికీ చెందేటట్టు, దీనివల్ల రాష్ట్రానికి అనేక భారీ పరిశ్రమలు యివ్వబడ్డాయి. కాని ఆరాష్ట్ర అర్థికతీవ్రతను మెరుగు పరచుటకు ఆ పరిశ్రమలు అంతగా తోడ్పడలేదు. ఎందుచేతనంటే పారిశ్రామికీకరణాన్ని, వ్యవసాయక అదాయాలతో నిలబెట్టుకోవలసియుంది. కాని పంజాబులో మాత్రం ఆ విధంగా నిలబెట్టుకో గలుగుతున్నారు.

"పంజాబు తర్వాత, ఆంధ్ర ప్రదేశ్‌లో మాత్రమే సంపద ఏకొద్దిమందివద్ద మాత్రమే కేంద్రీకృతం కాకుండా, అందరికీ చెందేటట్టు అవకాశాలు త్వరలోనే ఏర్పడబోతున్నాయి. మన రాష్ట్రంలో ఇనిషేటివ్ నిమిత్తం చేసిన అడ్డు దేశం మొత్తం మీద ఎక్కువ. రాష్ట్రం ఆర్థిక విషయంమీద వ్యవసాయం యొక్క ప్రభావం చాలా ఎక్కువగా వుంది. పరిశ్రమల పట్ల చాలా సంకుచితమైన అభిప్రాయాలుకూడా వున్నాయి. అటువంటి అభిప్రాయాన్ని వదలి పెట్టేయడం చాలా మంచి పని.

"సనత్‌నగర్

రేడియో

గురువారం, జూన్ 17

శక 1887 ★ జ్యేష్ఠ 27

విజయవాడ

357.1 మీ (840 కిలోసై.)

ఉదయం: 6-30 సుప్రభాతం - ప్రసార విశేషాలు; 6-40 అం. వా: 6-45 భక్తిరంజని- ఆధ్యాత్మిక రామాయణ కీర్తనలు: 6-55 సూక్తి ముక్తావళి; 7-00 తె. వా: 7-15 భజనకంగం; 7-30 క్లారినెట్: 8-00 అం. వా: 8-15 ప్రాంతాలు: 8-30 రోజా పత్రపతి: 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికుల కార్యక్రమం (హైదా. రి.): 1-00 క్లారినెట్: 1-30 లలిత సంగీతం: 1-40 హిం. వా: 1-50 తె. వా: 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు: 6-05 ప్రాం. వా: 6-15 ప్రస్తుతాంశం: 6-20 గ్రామస్థుల కార్యక్రమం: 7-00 తె. వా: 7-15 గ్రామస్థులకు: 7-30 పిల్లల సంగీతం: 7-45 మ. రిలే: 8-30 ధ. రిలే: 8-55 ప్రస్తుతాంశం: 9-00 ఆం. వా: 9-15 ఆంధ్ర మువ: 9-25 విరాసు సంగీతం: 9-30 కవి సోషి: 10-00 సంగీత రూపకములనుండి పాటలు. లాలి శ్రీకృష్ణయ్య: 10-30 అం. వా: 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి - జన గణ మన.

హైద్రాబాద్ - ఎ

485.4 మీ (740 కిలోసై.)

ఉదయం: 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ: 6-40 అం. వా: 6-45 భక్తిరంజని: 6-55 సూక్తిముక్తావళి; 7-00 తె. వా: 7-15 పంకీర్తనం - భక్తిపాటలు: 7-30 గానసుధ: 7-45 సంగీత శిక్షణ: 8-00 అం. వా: 8-15 విజయవాడ వలె: 8-30 విజయవాడ వలె: 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికుల కార్యక్రమం: 1-00 స్త్రీలకు (ఉర్దూ): 1-30 చిత్ర సీమ: 1-40 హిం. వా: 1-56 తె. వా: 2-00 వాతావరణ సూచన, సుగం సంగీత్: 2-10 ఉ. వా: 2-20 త్యాగ్రాజ కీర్తనలు: 2-30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు: 6-05 ప్రాం. వా: 6-15 ప్రస్తుతాంశము: 6-20 హై. వి.వలె: 7-00 తె.వా: 7-15 హై.వి.వలె: 7-45 మ. రిలే: 8-30 రేడియో న్యూస్‌రీల్: 8-50 కుమ్రీ: 8-55 ప్రస్తుతాంశం: 9-00 అం. వా: 9-15 ఉ. వా: 9-30 వి. రిలే: 10-00 ఠుమ్రీ, తప్సా: 10-30 అం. వా: 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి - జన గణ మన.

హైద్రాబాద్ - బి

కడప

265.5 మీ (1130 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సాయంత్రం 6-00 నుండి రాత్రి 9-30 వరకు

69.42 మీ (3355 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం: 6-30 హై. ఎ. వలె: 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై.)

6-00 హై. ఎ. వలె: 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

మధ్యాహ్నం: 12-30 హై. ఎ. వలె: 1-00 టి. జి. పద్మనాభన్: 1-30 హై. ఎ. వలె: 2.10 టి. జి. పద్మనాభన్: 2-30 ప్రసార సమాప్తి.

60.12మీ (4990 కిలోసై)

సాయంత్రం: 6-00 హై. ఎ. వలె: 6-20 గ్రామస్థుల కార్యక్రమం: 7-00 తె. వా: 7-15 గ్రామస్థులకు: 7-30 ప్రసంగం: 7-40 విరాసు సంగీతం: 7-45 హై. ఎ. వలె: 8-30 టి. జి. పద్మనాభన్: 8-55 హై. ఎ. వలె: 9-15 ధ. రిలే: 9-30 హై. ఎ. వలె: 10-00 ఎమ్. ఎల్. వసంతకుమారి: 10-30 హై. ఎ. వలె: 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి - జన గణ మన.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోసై.)

(60.98 మీ (4920 కిలోసై)

ఉదయం: 6-40 అం. వా: 6-45 మంగళ గానం: 7-00 తె. వా: 7-15 సంగీత మంజరి: 7-30 మ. ఎ. వలె: 8-00 అం. వా: 8-15 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.00 కార్మికుల కార్యక్రమం: 12-30 ప్రసార సమాప్తి.

1-00 ఆర్. ఎస్. శ్రీనివాసన్: 1-30 అం. వా: 1-40 గీత మంజరి: 1-50 తె. వా: 2-00 మధురగీతం: 2-10 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 వాద్యాత్మ సంగీతం: 6-00 అం. వా: 6-05 మద్రాసు ఎ. వలె: 6-20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లం): 6-30 కార్యక్రమ వివరణ (తమిళం): 6-35 వయోలిన్: 7-00 తె. వా: 7-15 వీణ, క్లారినెట్: 7-30 కదూగోష్ఠి: 7-45 తిరువిన్నుండిరిలే: 8-00 ప్రాంతాల కోరిన పాటలు: 8-55 ప్రస్తుతాంశం: 9-00 ఆం. వా: 9-15 ఆంగ్లమువ: 9-30 కవితాగోష్ఠి: 10-00 మ. ఎ. వలె: 10-30 అం. వా: 10-35 ప్రసారసమాప్తి - జన గణ మన.

ఏరవాసరంలో ధిమపరం హిందీ ప్రచార సమితి ద్వారా ఉచిత హిందీ తరగతులు శ్రీ నూకల రామానుజరావు ఈ నెల 13 న ప్రారంభించారు.

ధాన్యం రవాణాపై కేరళలో నిషేధం తొలగింపు

ప్రభుత్వ ప్రకటన

తిరువనంతపురం, జూన్ 14

పాల్ఘాట్‌జిల్లా నుండి ఆలెప్పీ - కొట్టాయం జిల్లాలకు కట్టువాడ ప్రాంతాలు దిగ్యాం. ఆహార ధాన్యాలను రవాణా చెయ్యరాదన్న రవాణా నిషేధాన్ని కేరళ ప్రభుత్వం తొలగించి వేసింది.

రాష్ట్రంలో ధాన్యాగారాలైన యీ ప్రాంతాలలో విధిగా ధాన్యసేకరణ చెయ్యాలన్న ఆంక్షలు గూడా తొలగించివేశారు. ఈ రోజు ప్రభుత్వం విడుదలచేసిన ప్రకటన ప్రకారం రాష్ట్రంలోనియ్యం. ధాన్యం రవాణా పూర్తిగా చేసుకోవచ్చు.

వ్యవసాయ వస్తు ధరలు

విజయవాడ, జూన్ 15

విజయవాడ రీజినల్ అగ్రికల్చరల్ మార్కెటింగ్ డైరెక్టరు 14-6-65న అందజేసిన ఉత్పత్తిదారులనుండి కొనుగోలు చేయు టోకు ధరలు (ఒక క్వింటాల్ 100 కిలోగ్రాములు లేక 220½ పౌనులు)

ధాన్యం

	75 కి	100 కి
నంబర్లు: విజయవాడ	రు. 34 50	46 00
" కాకినాడ	34 50	46 00
" చిత్తూరు	33 75	45 00
అక్కుల్లు: విజయవాడ	29 25	39 00
" తాడేపల్లిగూడెం	29 25	39 00
" కాకినాడ	29 25	39 00
" అయిదూలవలస	29 25	39 00
సన్నకృష్ణకాటుకలు:		
" తాడేపల్లిగూడెం	31 50	42 00
సన్నాలు: అయిదూలవలస	31 50	42 00
మొలకొలుకులు: నెల్లూరు	34 50	46 00

మిల్లు బియ్యం

నంబర్లు: విజయవాడ	రు.	74 00
" కాకినాడ		74 00
అక్కుల్లు: విజయవాడ		63 00
" తాడేపల్లిగూడెం		63 00
" కాకినాడ		63 00
" అయిదూలవలస		63 00
సన్నకృష్ణ కాటుకలు:		
" తాడేపల్లిగూడెం		67 76
నంబర్లు చిత్తూరు		74 06
సన్నాలు: అయిదూలవలస		67 76
మొలకొలుకులు: నెల్లూరు		74 06

పేరుశనగ

కాయలు	విజయవాడ	82 60
"	నంద్యాల	89 38
"	ఆదోని	84 37
"	విజయనగరం	84 44
పప్పు	విజయవాడ	116 25
"	నంద్యాల	118 75
"	ఆదోని	117 00
"	విజయనగరం	128 00
నూనె	విజయవాడ	237 60
"	నంద్యాల	239 00
"	ఆదోని	231 00
"	విజయనగరం	246 67

ఆపరాలు

కందులు: విజయవాడ	రు.	68 00
" గుంటూరు		72 00
" అయిదూలవలస		—
మినుములు: విజయవాడ		58 00
గుంటూరు		60 00
అయిదూలవలస		59 15
పెసలు: విజయవాడ		79 00
" గుంటూరు		88 00
" అయిదూలవలస		80 64
శనగలు: విజయవాడ		108 69

డొప్పలు

అనంతపురం	తెల్లని	63 00
నంద్యాల	పప్పని	57 00

బెల్లం

హిందూపురం	మొదటిరకం	73 00
"	మూడవరకం	40 00
చిత్తూరు	మొదటిరకం	48 67
"	మూడవరకం	37 33

జీడిపప్పు

వేటపాలెం	అమెరికన్‌రకం	రు. 579 53
"	దేశవాళి	556 82
"	బద్దలు	643 19
"	ముక్కలు	400 00

మిర్చి

2 ఒకటవ రకం	గుంటూరు	180 00
3 రెండు 2వ రకం	"	170 00
2 తిరస్కర రకం		—

నెయ్యి

	పల్నాడు	దేశవాళి
గుంటూరులో	700 00	110 00

కొబ్బరి కాయలు

(వియ్యింటికి ధరలు)	కొత్తవి	పాతవి
విజయవాడ	—	290 00
రాజమండ్రి	180 00	250 00
పాలకొల్లు	165 00	265 00

పసుపు

దుగ్గిరాలలో	కొమ్ములు	రు. 98 50
"	కాన్పూరు	122 00
"	దుంపలు	84 00
కడపలో	కొమ్ములు	84 00
"	దుంపలు	68 00

జనపనార

విజయనగరం	మొదటిరకం	115 21
	రెండవరకం	112 53
	మూడవరకం	109 86
అయిదూలవలసలో	మొదటిరకం	—
	రెండవరకం	101 33
	మూడవరకం	99 00

★ క్రీడారంగం ★

గ్రాస్ కోర్టు టెన్నిస్ పోటీలు

లండన్‌లో ప్రారంభం

లండన్, జూన్ 14

"లండన్ గ్రాస్ కోర్టు టెన్నిస్ చాంపియన్ షిప్" పోటీలు ప్రారంభమయ్యాయి.

మెన్స్ సింగిల్స్ మొదటి రౌండ్‌లో భారతీయ ఆటగాడు శ్రీ రామనాథన్ కృష్ణన్ మెనీలా ఆటగాడు ఇవాక్విమెదిన్‌ను అవలీలగా ఓడించాడు.

శ్రీ రామనాథన్ కృష్ణన్ 6-3, 6-2 స్కోరులో గెలుపొందాడు.

ప్రతిభావంతంగా ఆడిన శివ మిశ్రా

భారతీయ ఆటగాండ్రలో నాలుగోస్థానం ఆక్రమిస్తున్న యువకుడు శ్రీ శివ మిశ్రా బ్రిటిష్ ఆటగాండ్రలో ప్రథమునైన మైక్ సాంగ్‌స్టర్‌ను మొదటి రౌండ్‌లో "మూడు తిప్పలు పెట్టి- మూడు చెడు పుల నీళ్ళు" త్రాగించినంత పని చేశాడు.

వీ రిద్దరూ ఇంచుమించు రెండు గంటల పాటు ఆటఆడారు. చివరకు బ్రిటిషు ఆటగాని చేతిలో శ్రీ మిశ్రా 10-8, 3-6, 7-5 స్కోర్‌తో ఓడిపోయాడు.

శ్రీ మిశ్రా ప్రదర్శించిన ప్రతిభ ప్రేక్షకులను ముగ్ధులను కావించింది. ఒక సమయంలో శ్రీ మిశ్రా గెలుపొందగలడు భయం అన్న భావం ప్రేక్షకులలో కలిగింది.

ఇంటర్నేషనల్ సోసర్ లీగ్ టోర్నమెంటు

న్యూయార్క్, జూన్ 13

ఇక్కడ జరుగుతున్న ఇంటర్నేషనల్ సోసర్‌లీగ్ (ఫుట్‌బాల్) టోర్నమెంటులో బ్రాజిల్ జట్టు పశ్చిమ జర్మనీ జట్టును 4-2 గోల్స్‌తో ఓడించింది.

అమెరికా జట్టు ఇటలీ జట్టును 2-1 స్కోరుతో ఓడించింది.

నేపాల్ రాజుతో బెన్ బెల్లా ప్రత్యేక రాయబారి చర్చలు

ఆసియా-ఆఫ్రికా దేశాల మహాసభ సమస్యలపై

కాఠ్మండ్, జూన్ 14

ఆసియా-ఆఫ్రికా దేశాల ద్వితీయ మహాసభకు సంబంధించిన అనేక ముఖ్యాంశాలపై అల్జీరియా, నేపాల్ దేశాలు ఏకాభిప్రాయాన్ని కలిగివున్నాయని అల్జీరియా ఉపాధ్యక్షుడు బెన్ బెల్లావద్దనుండి వచ్చిన ప్రత్యేక రాయబారి అరీఫ్ గెల్లాల్ నేడిక్కడ అన్నారు.

అరీఫ్‌గెల్లాల్ నేపాల్‌రాజు త్రిభువన్‌దేవను కల్సుకొని చర్చలు జరిపారు. గెల్లాల్ ఢిల్లీకి బయలుదేరేముందు విమానాశ్రయంలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అల్జీరియా ఉపాధ్యక్షుని వద్ద నుండి నేపాల్ రాజుకు తానొక సందేశాన్ని తీసికొని వచ్చానని, తిరిగి నేపాల్ రాజువద్ద నుండి సమాధానాన్ని తీసికొని వెళ్తున్నానని అన్నాడు.

గెల్లాల్ శ్రీ మహేంద్రతో 35 నిముషాలపాటు మహాసభ ఏజండాను గురించి, ఆ మహాసభలో పాల్గొనే దేశాల గురించి, మహాసభ కార్యక్రమాన్ని గురించి చర్చించారు. మహాసభకు సంబంధించిన అనేక సమస్యలపై నేపాల్ రాజు తన అభిప్రాయాలను వ్యక్తంచేశారు.

మహాసభను విజయవంతం చేసేందుకు అల్జీరియా, నేపాల్ దేశాలు కూడ కృతనిశ్చయంతో ఉన్నాయని గెల్లాల్ పత్రికా విలేకరులతో అన్నారు.

కాఠ్మండూలో అరబ్ లీగ్ దౌత్య కార్యాలయం

నేపాల్ ప్రభుత్వ అంగీకారం

కాఠ్మండు, జూన్ 14

కాఠ్మండులో అరబ్‌లీగ్‌దౌత్యకార్యాలయం ఏర్పాటుకు నేపాల్ ప్రభుత్వం అంగీకరించిందని ఢిల్లీలోని అరబ్‌లీగ్ ప్రతినిధి డా. క్లోవిస్‌సౌద్ నేడిక్కడ అన్నారు.

ఆగస్టు మాసాంతంలోపు దౌత్యకార్యాలయాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని డా. క్లోవిస్ పత్రికా విలేకరులకు నేడు తెలియజేశారు.

దక్షిణ అరబ్ రిపబ్లిక్‌తో సహా కొన్ని అరబ్బుదేశాలతో మాత్రమే నేపాల్ దౌత్య సంబంధాలను కల్గివున్నది. అరబ్‌లీగ్ దౌత్య కార్యాలయాన్ని కాఠ్మండ్‌లో నెలకొల్పడంతో అరబ్‌లీగ్‌లో సభ్యదేశాలైన 13 రాజ్యాలతో నేపాల్‌కు దౌత్య సంబంధాలు నెలకొంటాయి.

నేపాల్ ఇజ్రాయెల్‌కు కూడా గుర్తించింది. ఇజ్రాయెల్ దౌత్య కార్యాలయం 1960 నుండి కాఠ్మండులో పనిచేస్తున్నది.

త్వరలో జరుగనున్న ఆఫ్రికా - ఆసియా దేశాల ద్వితీయ మహాసభలో మలేసియా పాల్గొనబోతున్నదని అరబ్‌లీగ్ అధ్యక్షుడు మహమ్మద్ ఫౌజీ అన్నారు.

బాడ్మింటన్‌లో అగ్రశ్రేణి ఆటగాండ్రు

జబల్‌పూర్, జూన్ 15

ఈ సంవత్సరం బాడ్మింటన్‌లో రైల్వే లకుచెందిన శ్రీ సురేష్ గోయల్, శ్రీ దిలీప్ గోష్ విద్యుదు ప్రథములుగాను, ద్వితీయులుగాను వచ్చారని భారత బాడ్మింటన్ అసోసియేషన్ గౌరవ కార్యదర్శి శ్రీ యస్. ఆర్. చాడా నేడు ప్రకటించారు.

తృతీయ, చతుర్థ స్థానాలకు అర్హులైన వారు ఎవరు లేరు.

స్త్రీల సింగిల్స్‌లో మిస్ మీనా షా, మిస్ పరోజనీ అప్టే, (రైల్వేస్) మిస్. జి. సుబేదార్, మిస్ సునీలాఅప్టేలు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్థ స్థానాలను పొందారు.

కృష్ణాజిల్లా యువజన ప్రతినిధులసమావేశం

నూతన కార్యవర్గ ఎన్నిక

విజయవాడ, జూన్ 14

4 వ కృష్ణాజిల్లా యువజనసంఘ ప్రతినిధుల సమావేశం జూన్ 12 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు హనుమంతరాయ గ్రంథాలయంలో జరిగింది.

సమావేశానికి శ్రీయుతులు ఇ. నాగేశ్వరరావు, వి. కోటేశ్వరరావు, కుమారి పి. ఉష అధ్యక్షవర్గంగా ఎన్నుకోబడ్డారు.

సౌరభ్య సంఘంగా శ్రీయుతులు కొల్లి నాగేశ్వరరావు, దలవాని వెంకటరత్నం, చంద్రప్రసాద్‌గార్లు ఎన్నికయ్యారు.

సమావేశంలో కృష్ణాజిల్లా యువజనసంఘ కన్వీనర్లు శ్రీ కొల్లి నాగేశ్వరరావు, శ్రీ దలవాని వెంకటరత్నం గత 5 మాసాలుగా జిల్లాలో యువజనోద్యమ పురోగతిని సమీక్షిస్తూ నివేదికను ప్రవేశపెట్టారు.

యువజనోద్యమానికి సంబంధించిన అనేక సమస్యలపై చర్చలు జరిగిన అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

అధ్యక్షులు: శ్రీ ఇ. నాగేశ్వరరావు.

ఉపాధ్యక్షులు: శ్రీ యస్. రంగారావు, శ్రీ ఆర్. కృష్ణయ్య. శ్రీ వి. పార్థసారథి.

కార్యదర్శి: శ్రీ కొల్లి నాగేశ్వరరావు.

సహాయకార్యదర్శులు: శ్రీ పి. కోటేశ్వరరావు శ్రీ కనకారావు, శ్రీ చంద్ర ప్రసాద్.

శ్రీయుతులు దలవాని వెంకటరత్నం, యస్. రామచంద్రరావు, కరీముఖాన్, యం. కృష్ణమూర్తి, పి. నరసింహారావు, పి. సుబ్బారావు, యం. అజాద్, పి. సత్యనారాయణ, పి. శ్రీకృష్ణ, సుబ్బారావు, కుమారి పి. ఉషగార్లు కార్యవర్గసభ్యులుగా ఎన్నికయ్యారు.

నూజివీడుతాలూకాకుండి ఒకరిని, నందిగామ తాలూకానుండి ఒకరిని కార్యవర్గంలోనికి కో-ఆప్టు చేసుకోటానికి నిర్ణయమైంది.

బొంబాయిలో దర్జీ సంస్థనివారల సమ్మె

వేతనాలు హెచ్చించాలని డిమాండ్

బొంబాయి, జూన్ 14

బొంబాయి పట్టణ దర్జీ సంస్థలలో పనిచేసే దర్జీ వారాడు తమకు వేతనాలు పెంచాలని, యితర సదుపాయాలు కలుగచేయాలని యీ రోజు లాంఛన సమ్మెను చేశారు. గత మూడు మాసాలలో యిది రెండవసారి సమ్మె. ఈ సమ్మెను సోషలిస్టువారి ఆధీనంలో వున్న బొంబాయి కార్మికసంఘ నిర్వహించుకున్నది. వెయ్యి మంది కార్మికులు బొంబాయి నగర వీధులలో హుర్రేగింపు జరిపారు. బహిరంగ సభలో వారి నాయకుడు జార్జి ఫెర్నాండెజ్ ప్రసంగించాడు. బొంబాయిలో వెయ్యి దర్జీసంస్థలున్నాయనీ 25వేలమంది కార్మికులు పనిచేస్తున్నారనీ. వీరిని నియమించిన యజమానులు కంట్రాక్టు పద్ధతిలో వేతనాలు దెల్లిస్తున్నారనీ. అయితే దుస్తులు తయారికొను వచ్చిన డబ్బులో 10 నుండి 15 శాతంగూడా వారికి యివ్వడంలేదని రాష్ట్ర కార్మికమంత్రికి ఫెర్నాండెజ్ ఒకలేఖ వ్రాసినట్లు తెలియచేశారు.

ఒక్కొక్క దర్జీ సంస్థకు నెలకు 8 వేల రూపాయలు లభిస్తున్నదనీ, అయినా దీనిలో నాలుగోవంతుగూడా వేతనాల క్రింద యివ్వడం లేదని ఆయన పత్రికల వారితో తెలియచేశారు.

భారత-సింహళ ప్రభుత్వాల ఒప్పందం

ప్రథమ చర్యగా సంయుక్తకమిటీ యేర్పాటు

కొలంబో, జూన్ 14

సింహళంలో పుట్టు భారత జాతీయులు సంబంధించి 1964 లో అక్టోబరులో చేసుకొన్న భారత-సింహళ ఒప్పందాన్ని అమలు పెట్టడానికి ప్రథమ దర్శనగా ఒక సంయుక్త కమిటీని నియమించడం జరిగింది.

సింహళంలో భారత హైకమిషనర్ శ్రీ టి. న. కౌల్, విదేశవ్యవహారాలకు సంబంధించిన సింహళ కంట్రోలర్ శ్రీ జయసింగలు ద్విసభ్యకమిటీగా భారత-సింహళ ప్రతినిధులుగా పనిచేస్తారు. తమకు ప్రభుత్వాల ప్రత్యామ్నాయ ప్రతినిధులనుకూడా ఏర్పాటు చెయ్యడం జరిగింది.

పోటీపార్టీ వైఖరి

(2 వ పేజీ తరువాయి)

పరమా తమ మేనిఫెస్టోలో చెప్పిన విధానాలు "జాతీయ బూర్జువా వర్గంలో అభ్యుదయంకోసం నిలబడే తరగతులతో సహా యావత్ ప్రజల ప్రయోజనాలకూ అనుగుణంగానే ఈ కర్తవ్యాలున్నాయి" అని చెప్పి 61 పేజీలో "జాతీయ ప్రజాతంత్ర సంఘటనను నిర్మించే విధ్యుక్త ధర్మాన్ని నెరవేర్చేందుకు పార్టీ పాటుపడే ఎన్నో ఇదే" అని చెప్పారు.

కాంగ్రెసువాములపట్ల దృక్పథం

"కాంగ్రెసువాములపట్ల దృక్పథం"అన్నశీర్షికలోని ఈక్రింది భాగాలను మరింత శ్రద్ధగా పోటీపార్టీ అనుయాయులు పరిశీలించాలని కోరుతున్నాము.

"కాంగ్రెసు వాములపట్ల దృక్పథం"లో 64 పేజీలో "మన ప్రజాసామాన్యంలో పెద్దభాగం కాంగ్రెసును అనుసరిస్తున్నది. మరో పెద్దభాగం ఏ రాజకీయ పార్టీకి చెందకుండానో లేక కాంగ్రెసేతర పార్టీలను అనుసరిస్తూనో ఉన్నది. ఉమ్మడిగా సాధించవలసిన కర్తవ్యాల నిర్వహణకై ఈరెండు భాగాలకుచెందిన ప్రజానీకమూ పూనుకొనేలా చేయాలి. అభ్యుదయకర విధానాల రక్షణకూ, కాంగ్రెసు ప్రజాత్మ ప్రజాస్వతంత్రేతర విధానాల ప్రతిఘటనకూ, అభివృద్ధి విరోధ శక్తులకు వ్యతిరేకంగా జరిగే ఈ పుమ్మడి పోరాటానికి ప్రత్యేకంగా కాంగ్రెసువారిని ఆకర్షించడానికి శతధా ప్రయత్నం చేయాలి.

"కాంగ్రెసుపార్టీ అభ్యుదయకర విధానాలను సమర్థించేకాంగ్రెసువాదులతోనూ, కాంగ్రెసును అనుసరించే ప్రజానీకంతోనూ కలిసి ఇటువంటి ఉమ్మడి కార్యకలాపాలను కొనసాగించడానికి ఒకవైపు ప్రయత్నిస్తూనే మరోవైపు కాంగ్రెసు మూల విధానాలు ప్రస్తుత జాతీయ అంతర్జాతీయ పరిస్థితుల దృష్ట్యా ఎలా అసమగ్రంగా వున్నవో కాంగ్రెసువాదులకు వివరించి చెపుతూ మనపార్టీ ఓడ్రుతో ప్రచారంచేయాలి కాంగ్రెసువాదులలో హృదయ పరివర్తన ప్రారంభమైంది. విదేశ ద్రవ్యమారకం, దేశీయ వనరుల, సేకరణ, ద్రవ్య విధానం, ప్రభుత్వ యంత్రాంగంలో అసమర్థత మొదలగు సమస్యలకు సంబంధించిన కష్టనష్టాలు ప్రజలకు మరింతగా తెలిసివస్తే కొద్ది కాంగ్రెసు వాదులలో ప్రారంభమైన ఈ ఆత్మ పరిశోధన మరింత పరిపక్వత పొందుతుంది.

మరొకవిధంగా చెప్పాలంటే ఉమ్మడి సమస్యలపై కాంగ్రెసులోనూ, కాంగ్రెసు వెలుపలా ఐక్య కార్యాచరణతోపాటు జాతీయ పునరుజ్జీవనానికి సంబంధించిన మూల సిద్ధాంతాలను కాంగ్రెసువారు ఇంచుమించు అంగీకరించేలా ఒక ప్లానూ పద్ధతి ప్రకారం పార్టీ ప్రచారం చేయాలి. కాంగ్రెసులోని ప్రజాతంత్ర వాదులలో ఐక్యత నెలకొల్పడానికి, అటు కాంగ్రెసు సంస్థ అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలను ఎదుర్కొని పోరాడడానికి ఇది మన మనుసరించవలసిన వైఖరి" అని స్పష్టంగా చెప్పాడు.

ఇంతస్పష్టంగా కాంగ్రెసువారు అనుసరించవలసిన వైఖరి పోటీపార్టీవారు ఆనాడు చెప్పినప్పుడు. ఎవరూ వారిని "బూర్జువా వర్గానికి ఏజంట్లు, కాంగ్రెసుకు రోకలి"ని నిందించలేదు.

1961 మార్చి నెలకీ, 1962 అక్టోబరుకు మధ్య అంటే సుమారు పంతర్నరేండ్ల కాలంలో "నెహ్రూ ప్రభుత్వం సామ్రాజ్యవాదుల కోకగా మారి..దా?

చైనా నాయకుల దృష్టిలో, ఆదరణలో వచ్చిన మార్పుకు అనుగుణంగానే పోటీ నాయకుల మస్తిష్కంలో మార్పు వచ్చిందనేది స్పష్టంకావడంలేదా? ఆనాడు ప్రభుత్వ విధానాలలోని అభివృద్ధికర అంశాలను చెప్పిన పెద్దలు ఈనాడు కాంగ్రెసును ఓడించడానికి ముస్లింలీగు, వర్గ అభివృద్ధి నిరోధక పోటీకాంగ్రెసు, స్వతంత్రపార్టీలతో చేతులు కలిపి ఏవిధంగానైనా నాదాసీట్లు తెచ్చుకునే తాత్రయం ఎందుకు చూపుతున్నారు?

మాటల్లో విప్లవం, ఆచరణలో, ఎన్నికలలో సీట్లు నెగ్గడానికి తాత్రయం - ఈ తప్పుకు అసలు వాదాన్ని, పోటీపార్టీ నాయకులు అవలంబించటంలోని అంతరార్థం ఏమిటి? అన్నది పదేపదే వారి అనుయాయులు అడగాలి.

ఐదిత్ వ్యాసం

1960 నుం॥ వరల్డు మార్క్సిస్టు రివ్యూలో ఇండోనీషియా కమ్యూనిస్టుపార్టీ నాయకుడి వ్యాసాన్ని 1960 నుం॥ జూన్ నెల సందేశంలో అనువదించి "ఐక్యతకు కమ్యూనిస్టుపార్టీ కృషి" అన్న పేరుతో వేశారు.

ఆ వ్యాసంలో "ఇండోనీషియా విప్లవం, దాని, ప్రజాతంత్ర విప్లవ స్వభావం కలది. దాని లక్ష్యాలను సాధించడానికి అది ప్రధానమైన ఎత్తుగడ అభ్యుదయకర, మధ్యతరగతి శక్తుల మధ్య - అంటే ప్రజా శక్తులమధ్య ఐక్యత సాధించడం, జాతీయ సంఘటనను నిర్మించడమంటే. మొత్తం జాతి అనగా కార్మికుల్ని రైతుల్ని పెట్టి బూర్జువా వర్గాన్ని జాతీయ బూర్జువా వర్గాన్ని సమీకరించేయుక్త కృషి సల్పటం" అని వ్రాశారు. అంటున్న ఐదిత్ గారిని పోటీపార్టీవారు "లేదనేదు, మరోమాట" అనలేదు.

అదే వ్యాసంలో, మలాయాలో, మాలాయ పరిస్థితుల ప్రకారం లేదూ నిర్మాణ పద్ధతులు అవలంబించి ఏదుర్కొన్నారనుకుని గురించి చెబుతూ ఐదిత్ ఇలా అన్నాడు "ఇందులో ఏ విధమైన మార్పు వస్తుందో గురించి రెండు మాటలు వివరించడం లేదు. మలాయాలో ఎక్కువగా గురించి తప్పుగా అర్థం చేసుకుని, అభివృద్ధి నిరోధక పద్ధతుల్ని అవలంబించడం జరుగుతుంది. ఈ విధమైన పద్ధతులు వ్యవస్థను పాలక్రమేణా పెంపొందించుకుంటాయి. ఇలాంటివారు సమస్యలు కలవారే. అయితే సందేహమేమంటే, ఎప్పుడు అర్థరహితంగా ఎడమవైపు మొగ్గుతారో వారినిలదీస్తారు. అయితే మన సామాజిక పరిస్థితులపట్ల శ్రద్ధచూపకుండా వారు తమ అభిప్రాయాలు నేర్పరచుకుంటారు. వారెల్లప్పుడూ లౌకిక పరిస్థితుల మీద కాక, స్వీయవిధ్వాదనలమీద ఆధారపడి అలా చిత్తారు, మరికొందరు విప్లవగమనాన్ని ఆలస్యంచేసేందుకు. అది తన లక్ష్యాన్ని చేరకోకుండా చేసేందుకు ప్రయత్నిస్తారు. "పెంటనే సోషలిస్టువిప్లవం కావాలం"టూనే విప్లవాన్ని నాశనం చేయజూస్తుంటారు".

"ఇట్టివాదనలంటే చాలా ప్రమాదకరమైనవి. ఎందుచేతనంటే అది విప్లవోద్యమానికి నొప్పి హాని కలుగ చేస్తుంది. ఉదాహరణకు జాతీయ బూర్జువావర్గంలో విప్లవమంటే చాలా భయం వుంది. తత్ఫలితంగా వారు విప్లవానికి శత్రువులవుతున్నారు. ఇదివరలో శత్రువులుగా వున్నవారు ఇంకా ఎక్కువ శత్రువులవుతున్నారు. కాబట్టి వామాదంవరం కలవారు తాము అతివాదులమని ఎంత చెప్పుకున్నా విజానికి సామ్రాజ్యవాదుల మీద, వారి స్వాములు మీద పదవలసిన దెబ్బలు మరొకరుమీద పడేటట్లు చేస్తున్నారు. అంటే ప్రజాసమర్థ ఐక్యతను చీల్చుతున్నారు."

ఇలా చెప్పినందుకూడాను ఐదిత్ పోటీపార్టీవారు తనకేదో కనీసం తప్పు అని విమర్శించలేదు.

కాని 1962 లో చైనా భారతదేశంమీద చేసిన దురాక్రమణను ఖండించిన సాహసికి నాను కమ్యూనిస్టుపార్టీ ని. కాంగ్రెసుతోడ అనిగాంగే ఇంకా పోటీపార్టీ ఏజంట్లు నిందుతున్నారు.

శ్రీనగర్ లో 35 మంది అరెస్టు

శ్రీనగర్, జూన్ 14

ప్రస్తుతం అమలులోవున్న నిషేధాజ్ఞలను ఉల్లంఘిస్తూ, నగరంలో రాకపోకలకు అవరోధం కలిగిస్తున్నందుకుగాను యీ రోజు శ్రీనగర్‌లో 35 మందిని అరెస్టుచేశారు. అరెస్టు చేయబడ్డవారిలో పవిత్ర కేశ సంరక్షణ కమిటీ అధ్యక్షుడైన సహాయ నిరాకరణోద్యమం ప్రారంభించిన వలంటీర్లు ఉన్నారు.

జనవాక్య సేకరణ జరుగాలంటూ వీరు ఏనాదాలిచ్చారు. ఈ సహాయ నిరాకరోద్యమ దళం అవామి కార్యపరిణామ సంఘానికి చెందినది.

తెనాలి, గుంటూరు, గుడివాడ, భీమవరం మీదుగా మద్రాసు, కలకత్తాలమధ్య ఎక్స్‌ప్రెస్‌రైలు

మచిలీపట్నం, జూన్ 14

మచిలీపట్నం నుండి, హైదరాబాద్, మద్రాసు మధ్య ప్రయాణానికి వీలుగా ఈ సంవత్సరం ఆర్థోడక్సు-డి నేచుగాపోయే రైల్వే ఎక్సెలను యస్పాటు చెయ్యడం జరుగుతుందని, మద్రాసు నుండి తెనాలి, గుంటూరు, విజయవాడ, గుడివాడ, భీమవరం, మీదుగా కలకత్తాకు ఒక సర్కార్ ఎక్స్‌ప్రెస్‌ను యస్పాటుచేసే నిర్ణయం గూడా జరిగిందని తెలిసింది.

కొచ్చిన్‌లో యిటీవల మండల రైల్వే వినియోగదారుల సంఘం జరిపిన సభా సమావేశంలో యీ నిర్ణయం